

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 15, ఆగష్టు 2025 | 16 పేజీలు

## పరిపాలన సౌలభ్యం కోసం నూతన సర్కిల్ ఏర్పాటు

**- కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరే - గణపురం పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం..**

**- గణపురం సిఐగా సిహెచ్ కరుణాకర్ రావు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో


గణపురం మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులతో కలిసి ఎస్పి కిరణ్ ఖరే గురువారం ప్రారంభించారు. గతంలో చిట్యాల సర్కిల్‌లో గణపురం, రేగొండ ఉండేది.



16వ పేజీలో...

# ఆదివాసి ఆటగాడని చిన్న చూపా...?





ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అవుతున్న మారుమూల ప్రాంతాల్లో ఆది వాసీలకు ఆ పలాలు దక్కడం లేదు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామంటున్న ప్రభుత్వాలు, ఐటీడీఏ ల కాకిలెక్కలు కాగితాల లోనే కనబడుతు న్నాయి.కాలే కడుపుతో పొట్ట చేత పట్టుకుని, ఖండంత రాలుదాటి భారతదేశ కీర్తిని నలుమూలల చాటుతున్న ఆ గిరిజన యువకుడుమోడెం. వంశీ కి స్వదేశంలో పిడికెడు మెతుకులు తినడ మే గగనం అవుతుంది.దుర్భర పేదరికం ఒక వైపు... అడుగడుగునా ముంచేయాలని చూసే సమస్యల సుడిగుండాలు ఒక వైపు...అక్కున చేర్చుకునేందుకు అమ్మ నాన్న లేరు.. తాతలు సంపాదించిన ఆస్తిపాస్తు లు లేవు...ఉన్నదల్లా ఒక్క ఆత్మ విశ్వాసమే... దాన్ని నమ్ముకుని అంతర్జా తీయ స్థాయిలో పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకం సాధించాడు... అయినా ప్రోత్సాహం లేదు... ముందుకు సాగమని ప్రోత్సహించేవారు లేరు...

2 లో..

**79వ స్వతంత్ర భారతంలో ఆదివాసి ఆటగాడికి దక్కని గౌరవం... ఆదివాసి ఆటగాడని ప్రభుత్వం పట్టించుకోవడం లేదా... కఠోర శ్రమతో ఖండాతరాలు దాటిన... దేశీయంగా దక్కని గుర్తింపు కరువు... కాలే కడుపుతో ఆత్మవిశ్వాసంతో విజయతీరాలకు పయనం... సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించిన మారని వంశీ బతుకు చిత్రం.. ఎంట్రీ ఫీజు కి డబ్బులు లేక కష్టాలు పడుతున్న వంశీ..**

2వ పేజీలో...

## భారీ వర్షాల నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలి


**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



2వ పేజీలో...

## పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం..!



**- పంచాయతీల్లో అడుగడుగునా సమస్యలే - పేరుకపోతున్న చెత్తాచెదారం - పట్టించుకునేవారు కరువు - పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలనెక్కడా..?**

బచ్చన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది.. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది... ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది.దీంతో బచ్చన్నపేట పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం..!

## - పంచాయతీల్లో అడుగడుగునా సమస్యలే
## - పేరుకపోతున్న చెత్తాచెదారం
## - పట్టించుకునేవారు కరువు
## - పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలనెక్కడా..?

**బచ్చన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది.. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది... ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది. దీంతో బచ్చన్నపేట పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. మండలంలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో అభివృద్ధి కుంటు పడింది. పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీరు, వీధి దీపాలు తదితర సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో ప్రత్యేకంగా అభివృద్ధి కార్యక్రమాలు ఏమి చెప్పడం లేదు. మండలంలో 21గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 5గ్రామ పంచయతీలు మంజూరయ్యాయి. గ్రామా పంచాయతీల నెలనెల రావల్సి న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ కకపోవడంతో గ్రామపంచాయతీల నిర్వాహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. సిబ్బంది జీతాలు రెండు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. మండలంలోని పారిశుధ్యం అధ్వానంగా మారింది. అన్ని గ్రామాల్లో పారిశు ధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు. అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయి. గ్రామాల్లో నెలల తరబడి మినరల్ వాటర్ ప్లాంట్లు పనిచేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం లోపించింది. రోడ్లపై మురుగు నీరు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. పలుచోట్ల రోడ్లు దెబ్బతిని అధ్వానంగా మారాయి.

గ్రామాల్లోని సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పారిశుధ్య కార్మికులకు సక్రమంగా వేతనాలు అందడం లేదు. ఒక్కొక్కరికి రెండు మూడు గ్రామాలను కేటాయించారు. దీంతో ప్రత్యేకాధికారులు గ్రామాలకు రెండు, మూడు రోజులకొకసారి వెళ్లడంతో పర్యవేక్షణ కరువైంది. గ్రామపంచాయితీ సిబ్బంది మురికి కాల్వల నుంచి తీసిన మట్టి, చెత్తాచెదారం ట్రాక్టర్ల ద్వారా తొలగించడం లేదు. గ్రామాలలోని కాలనీలో వీధి దీపాలు లేక ఇబ్బందిపడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఒక్కొక్కరికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పజెప్పడంతో ప్రత్యేక అధికారులపై పని భారం ఎక్కువైంది. పంచాయితీ కార్యదర్శులే గ్రామల్లో అత్యవసర సేవలకు ఖర్చు పెడుతున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో వీధి దీపాలకు సంబంధించిన బిల్లులు పేరుకుపోయాయి. కొన్ని చోట్ల గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ల వాయిదాలు చెల్లించలేని పరిస్థితులు ఉన్నాయి. కేంద్ర నిధులు కూడా నిలిచిపోవడంతో ఇబ్బందిపడుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టిచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయింది. రోడ్లపై చెత్త పేరుకుపోయింది. కాలనీలో డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు ఇళ్ల చుట్టూ చేరి దుర్వాసన వెదజల్లుతోంది. మండల ప్రత్యేక అధికారితోపాటు, గ్రామాల ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని, ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 26గ్రామ పంచాయతీలుండగా రెండు నుంచి మూడు గ్రామాలకు ఒక్క ప్రత్యేకాధికారిని నియమించారు. ప్రత్యేకాధికారులు చుట్టపు చూపుగా గ్రామాలకు వచ్చి పోతుండగా పారిశుధ్యం, వీధి ధీపాలు, మంచినీటి సరఫరా పైపులైన్ల మరమ్మతులు జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెలనెలా ట్రాక్టర్ కిస్తీలు, ట్రాక్టర్లకు డీజిల్‌కు, విద్యుత్ బిల్లుల భారం కార్యదర్శులపైనే పడుతోంది. ప్రత్యేకాధికారులు అంటిముట్టనట్టు ఉంటున్నారు. అధ్వానంగా డంపింగ్ యార్డులు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ప్రత్యేకపాలనలో పారిశుధ్యం పడకేసింది. గ్రామపంచాయతీల పదవీ కాలం ముగిసిన తర్వాత అన్ని గ్రామాలకు అధికారులు ప్రత్యేకాధికారులను నియమించారు. రోజువారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందుతున్నా రోజువారీ నిత్యావసరాల కోసం గ్రామాల్లోని బోరు బావులపై ప్రజలు ఆధారపడుతున్నారు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి ఉన్నది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని, ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసి ఆటగాడని చిన్న చూపా...?

### 79వ స్వతంత్ర భారతంలో ఆదివాసి ఆటగాడికి దక్కని గౌరవం...
### ఆదివాసి ఆటగాడని ప్రభుత్వం పట్టించుకోవడం లేదా...
### కఠోర శ్రమతో ఖండాతరాలు దాటిన...
### దేశీయంగా దక్కని గుర్తింపు కరువు...
### కాలే కడుపుతో ఆత్మవిశ్వాసంతో విజయతీరాలకు పయనం...
### సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించిన మారని వంశీ బతుకు చిత్రం..
### ఎంట్రీ ఫీజు కి డబ్బులు లేక కష్టాలు పడుతున్న వంశీ..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అవుతున్న మారుమూల ప్రాంతాల్లో ఆదివాసీలకు ఆ పలాలు దక్కడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామంటున్న ప్రభుత్వాలు, ఐటీడీఏల కాకిలెక్కలు కాగితాలలోనే కనబడుతున్నాయి. కాలే కడుపుతో పొట్ట చేత పట్టుకుని, ఖండంతరాలుదాటి భారతదేశ కీర్తిని నలుమూలల చాటుతున్న ఆ గిరిజన యువకుడుమోడెం. వంశీ కి స్వదేశంలో పిడికెడు మెతుకులు తినడమే గగనం అవుతుంది. దుర్భర పేదరికం ఒకవైపు...అడుగడుగునా ముంచేయాలని చూసే సమస్యల సుడిగుండాలు ఒకవైపు...అక్కున చేర్చుకునేందుకు అమ్మ నాన్న లేరు..తాతలు సంపాదించిన ఆస్తిపాస్తులు లేవు...ఉన్నదల్లా ఒక్క ఆత్మవిశ్వాసమే... దాన్ని నమ్ముకుని అంతర్జాతీయ స్థాయిలో పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకం సాధించాడు... అయినా ప్రోత్సాహం లేదు...ముందుకు సాగమని ప్రోత్సహించేవారు లేరు...

**ఆదివాసి ఆటగాడని ప్రభుత్వాల నిరాదరణ...**

పాలకుల, ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపమే ఆ గిరిజన యువకుడు పాలిట శాపంగా మారింది. గిరిజనుడే కదా అనే చిన్న చూపే ఈ ఆదివాసి ఆటగాడు ప్రభుత్వాల నిరాధారణకు గురవుతున్నాడని ఆదివాసి సంఘాలు ఘోషిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కట్టుబడి ఉన్నామంటూ కల్లిబొల్లి మాటలు చెప్పే ఏజెన్సీ ప్రాంత నేతల నేతి బీరకాయ హామీలు నీటి మీద రాతలు గానే మిగులుతున్నాయి. మారుమూల గిరిజన గూడెం నుండి ఖండాంతరాలు దాటి వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పతకాలు సాధించిన, పట్టుమని పిడికెడు మెతుకులు తినే ఆర్థిక స్తోమత లేదు. నిత్యజీవితంలో విపత్కర పరిస్థితుల పరీక్షలను ఎదుర్కొంటూ ఉదయం పూట సెక్యూరిటీ గార్డుగా విధి నిర్వహణలో ఉంటూ, రాత్రివేళ ప్రాక్టీస్ చేస్తూ ముళ్లదారులలో ప్రయాణిస్తూ తన లక్ష్యం కోసం నేల విడిచి సాహసమే చేస్తున్నాడుఆలనా పాలనా చూసే అమ్మానాన్న లేని... ఓ ఆదివాసి అనాధ యువకుడు కఠోర శ్రమతో ఖండాంతరాలు దాటి ఆకాశమే హద్దుగా వెయిట్ లిఫ్టింగ్ లో తన ప్రతిభను చాటుతుంటే దేశీయంగా ఆదరణ కరువవుతోంది.

**ఆదివాసి అని చిన్న చూపా...?**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మోడెం. వంశీ పరిస్థితి అత్యంత దయనీయం. దేశానికి రాష్ట్రపతి ఆదివాసి ఐనా, తెలంగాణలో కీలక పదవిలో ఉన్న ఆదివాసి మంత్రి ఐనా, కేంద్రం, రాష్ట్రంలలో అత్యున్నత స్థానంలో ఇద్దరు ఆదివాసి అమ్మలే ఐనా, ప్రతిభ ఉండి కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎంతోమంది మట్టిలో మాణిక్యాలు ఏజెన్సీ ప్రాంతాల్లో కూరుకుపోయి ఉన్నారన్నది జగమెరిగిన సత్యం. పథకాల వేటలో భారత్ వెనుక పడుతోందనేదానికి, ఇటువంటి వివక్ష కారణం. భారత దేశానికి ఒలంపిక్ పథకాలు రావట్లేదు రావట్లేదు అంటే ఎలా వస్తాయి. వంశీ లాంటి ప్రతిభావంతుడికి సరైన ప్రోత్సాహకరమే లేనప్పుడు అది ఎలా సాధ్యమని ప్రశ్న తలెత్తుతోంది. ఇటువంటి ఆణిముత్యాలకు ప్రోత్సాహమే లేనప్పుడు ఆదివాసీలకు ఆదరణ లేదన్నది నిజం.

**స్వశక్తితో వంశీ సాధించిన విజయాలు..**

2020లో సౌత్ ఇండియా టోర్నీలో జరిగిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ప్రథమ స్థాయి.చ 2021లో సబ్ జూనియర్ కేటగిరిలో జరిగిన పోటీలో ప్రథమ స్థాయిలో115 కేజీల విభాగంలో నిలిచి గోల్డ్ మెడల్. 2022 కేరళ జరిగిన జాతీయ స్థాయి పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో 505 కేజీలు ఎత్తి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్. 66 కేటగిరిలో 2025 లో మాల్టా దేశంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో 662.5 కేజీల బరువులో గోల్డ్ మెడల్. కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సౌత్ ఆఫ్రికాలోని సన్ సిటీలో అక్టోబర్ లో జరిగింది. ఇక్కడ జరిగిన జూనియర్ విభాగం లో 677.5 kg ల బరువు అవలీలగా ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఆషియన్ ఛాంపియన్ షిప్ దేహ్రాడూన్ 2025 మే నెలలో జరిగిన జరిగిన 695 కేజీ విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ కైవసం.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించిన మారని బతుకు చిత్రం..**

అంతర్జాతీయ స్థాయిలో ఆడి దేశానికీ, తెలంగాణ రాష్ట్రానికి పేరు తెచ్చాడు. మాల్టా దేశంలో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు వెళ్లినట్టు వంశీ చెప్పినాడు. కానీ ఎటువంటి ఆర్థిక సహాయం అందివ్వలేదని వాపోయాడు. అన్ని విషయాల్లో ముందుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ బిడ్డను ఆర్థికంగా ఆదుకుంటే ఉత్తమ ప్రతిభ కనబరచి దేశానికీ, రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తా అని వంశీ అంటున్నాడు.

**ఎంట్రీ ఫీజు కి డబ్బులు లేక వెతలు...**

ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సన్ జోషి కోస్టరికలో ఆగష్టు 22 నుండీ సెప్టెంబర్ 05 వరకు సాన్ జోష్ కోస్టారిక దేశంలో జరుగునున్న అంతర్జాతీయ పవర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో ఇండియా నుండీ ఆడడానికి పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా వంశీని ఎంపిక చేసింది. ఈ పోటీలో వంశీ ఇండియా తరపున ఆడనున్నారు. అందుకు వంశీకి ఎంట్రీ ఫీ వంటి వివిధ అవసరాల కోసం నాలుగు లక్షల యాభై వేల రూపాయిలు అవసరం ఉన్నది. దీనికి కోసం నెలరోజులుగా గిరిజన ప్రజా ప్రతినిధుల చుట్టూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతోందని వంశీ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సమయం దగ్గర పడుతుండడంతో టోర్నీకి వెళ్ళడానికి డబ్బులు సర్దుబాటు కాలేదని ఆందోళన చెందుతున్నాడు.

# భారీ వర్షాల నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో,** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్ట , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, కె నారాయణ, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వర్షాలపట్ల జాగ్రత్తలు వహించాలి

**- పంట చేల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి**

**- రైతువిజ్ఞానకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.శ్రీలత**

**రఘునాథపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:**

గడిచిన వారం నుండి రాష్ట్రం అంతటా తేలికపాటి నుండి ఓ మోస్తారు మరియు కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి. జనగామ జిల్లాలో జూన్ నుండి ఆగష్టు వరకు సాధారణ వర్షపాతంతో (403.2 మీ.మీ)పోలిస్తే 6 శాతం అధిక వర్షపాతం నమోదు కావడం జరిగింది(426 మి.మీ). రాష్ట్ర రైతాంగం భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పలుపంటలలో నీరు నిలవడం, అప్పుడే వరినాటిన విత్తిన పొలాలలో, ముఖ్యంగా వాన కాలంలో సాగుచేసిన ప్రత్తి, కంది, మొక్కజొన్న పంటలలో రైతాంగం జాగ్రత్తలు పాటించాలని రైతు విజ్ఞానకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ డి.శ్రీలత తెలిపారు.



-వరి..: భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున వరి నాట్లు లేదా నేరుగా దమ్ము చేసుకుని విత్తుకోవడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని, పొలం నుండి అధిక నీటిని మురుగు కాలువలు ఏర్పాటు చేసుకుని తీసివేయాలన్నారు. పొలంలో ఎరువులు, పురుగు మందుల పిచికారి తాత్కాలికంగా వాయిదా వేయాలని, సల్పకాలిక వరి రకాలను (120125 రోజులు) ఎంచుకొని ఆగస్టు నెలాఖరు వరకు దమ్ము చేసుకొని నేరుగా విత్తుకోవచ్చునని తెలిపారు. నీటి ముంపుకు గురైన పంట పొలాలలో సల్ఫైడ్ దుష్ప్రభావం గమనించి నట్లయితే, మురుగునీటిని బయటకి తీసివేసి, మొక్కల వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా సన్నని నెర్రలు వచ్చేవరకు ఆరబెట్టి మళ్లీ నీరు కట్టాలన్నారు. కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు ఆశించకుండా పొలంగట్లపై కలుపు లేకుండా ఉంచుకోవాలన్నారు. ముదురు నారు వేసే రైతాంగం నారు కొనలు తుంచి చదరపు మీటరుకు 66 మొక్కలు ఉండేటట్లు 15/10 సెం.మీ దూరంలో నాటుకోవాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత, నెలరోజుల పంటలలో అధిక మోతాదుగా ఎరువులను, ఎకరాకు 25 కిలోల యూరియా 10కిలోల పొటాష్ వేయాలన్నారు.

**- ప్రత్తిపంటకు..:** ప్రస్తుతం ప్రత్తిపంట శాకీయ దశ నుండి పూత, పిందే దశలో ఉంది. కావున ముంపుకు గురైన పంటలో వడలు తెగులు ఆశించడానికి అనుకూలం. కావున పంట పొలాల నుండి మురుగునీటిని తీసివేసి, వర్షం తగ్గిన తర్వాత పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13045 లేదా యూరియా 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలన్నారు. నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ల నివారణకు 3గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2గ్రా. కార్బండీజం + మ్యాంకోజెబ్ ను నేల తడిచేటట్లుగా పిచికారి చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25కిలోల యూరియా 10కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అదనపు మోతాదుగా వేసుకోవాలని తెలపారు.

**- మొక్కజొన్న...:** మొక్కజొన్నలో అధిక నీటిని వెంటనే తీసివేయాలని, అధిక వర్షాలు, వాతావరణం వలన భాస్వరం లోపం గమనించినట్లయితే (ఆకులు ఊదా రంగులోకి మారుతాయి), వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రాముల 19:19:19 లేదా 20 గ్రాముల డి.ఏ.పిని కలిపి విచికారి చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు పై పాటుగా 20కిలోల యూరియా 15 కిలోల పొటాష్ అదనపు మోతాదుగా వేయాలని తెలిపారు.

**- కందిపంట..:** ముంపునకు గురైన కందిపంటలో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంటుందని, తెగులు గమనించిన వెంటనే నివారణకు 2 గ్రాముల మెటలాక్సిల్ మందును లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత వీలైనంత వరకు అంతరకృషి చేసుకోవాలని, కూరగాయల పంటలలో (వంగ టమాటా, మిరప, బంతి నారుమళ్లలో నారు కుళ్ళు సోకకుండా, 3గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను లీటర్ నీటికి చొప్పున కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. రైతాంగం పైన తెలిపిన జాగ్రత్తలు పాటించి వానాకాలం పంటలలో పంట నష్టం జరగకుండా చూసుకోవాలని తెలిపారు.




# ప్రతీ ఇంటిపై జాతీయజెండా ఎగరాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్**

**తరిగొప్పుల, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



బిజెపి రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపుమేరకు పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ తరిగొప్పుల మండలకేంద్రంలో నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందే విధంగా ర్యాలీలో స్వాతంత్ర అమరవీలను కొనియాడుతూ నినాదాలు చేశారు. మండలఅధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మన జాతీయపతాకం ప్రతీఒక్కరి ఇంటిపై ఎగరవేయాలని, దేశంపట్ల ప్రజలు ముఖ్యంగా యువత ఎల్లప్పుడూ ప్రేమను చాటాలని, మేముసైతం అంటూ దేశ సేవలో ముందు వరుసలో ఉండాలని 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతీఒక్కరు స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఎదగడం భారతీయులకు ఎంతో గర్వకారణం అన్నారు. శత్రు దేశాలకు వణుకు పుట్టే విధంగా భారత సైన్యం శక్తివంతమైంది అన్నారు. దీనికి నిదర్శనం మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ విజయం అన్నారు. ఈ కార్యక్రమంలో తిరంగా ర్యాలీ ప్రోగ్రాం కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడవత్ రాజునాయక్, బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్, సుధాకర్, ప్రవీణ్ నాయక్, రాజశేఖర్‌చారి, ముప్పిడి రమేష్, సాంబరాజు, బాలయ్య, సాగర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందించిన సిద్ది మహేందర్

**రఘునాథపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:**

పుట్టిన గ్రామానికి ఏదో ఒకవిధంగా సేవ చేయాలని దృక్పథంతోనే ప్రాథమిక పాఠశాలలో విద్య అభ్యసించే విద్యార్థుల కోసం విరాళం అందిస్తున్నట్లు సిద్ధి మహేందర్ అన్నారు. గురువారం మండలంలోని ఖిలాషాపురం మండల ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ సందర్భంగా సిద్ధి మహేందర్‌ను సన్మానించారు. గత సంవత్సరం 2024-25లో 44మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సంవత్సరం 185మంది విద్యార్థులు ఉండగా పిల్లలకు సరిపడ గదుల కొరత ఉన్నందున తల్లిదండ్రులు ఒక అడుగు ముందుకు వేసి తల్లిదండ్రులు శ్రమపడి నిర్మిస్తున్న క్రమంలో సిద్ధి మహేందర్‌ని కలిసి కొంత ఆర్థిక సహాయం అందించాలని కోరగా వారు పెద్ద మనసుతో నూతన 2గదులకు సరిపడ రూ.250000/ విద్యార్థుల కూర్చోవడానికి 2గదులకు సరిపడ 20 బెంచ్‌లు అందించారు. సమాజం లో విద్యార్థుల దశ చాలా ముఖ్యమైనది చదువు విలువ తెలిసిన ప్రతి ఒక్కరూ పిల్లల కోసం చేయూత అందిస్తారు అని సిద్ధి మహేందర్ అన్నారు.సిద్ధి కుటుంబ సభ్యులకు మండల ప్రాథమిక పాఠశాల పక్షాన తల్లిదండ్రులు పక్షాన ఖిలాషాపురం గ్రామ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలేటి యాదవరెడ్డి, తల్లిదండ్రులు మీసాల వీరన్న, కాయితాల రాజమోళి, పుప్పాల ఉదయ్, అవుదొడ్డి మహేష్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డా,వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

వరంగల్ జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణలో ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆశవ్యాధులను నియంత్రించడంలో ముందు వరుసలో ఉన్నారు వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని ఎంజీఎం హాస్పిటల్ ప్రజలకు ప్రాణదాత అని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో మెడికల్ క్యాంపులను నిర్వహించాలివరంగల్ కలెక్టరేట్ సమావేశపు మందిరము లో కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతన గురువారం సీజనల్ వ్యాధుల నియంత్రణపై సమీక్ష సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికితెలంగాణా ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ డా,.వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్. సమీక్ష చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో అంటువ్యాధుల రిపోర్ట్ మలేరియా 7 కేసులు, డెంగ్యూ 54 కేసులు మాత్రమే నమోదు అయినయి. అన్ని కూడా నియంత్రణలోనే ఉన్నాయని తెలిపినారు. డిపిఒ వరంగల్, మున్సిపాలిటీ వరంగల్, వర్ధన్నపేట నర్సంపేట



ఎంజీఎం సికేఎం సూపర్డెంట్లు వారి వారి నివేదికలు తెలిపిన అనంతరం ఈ విధముగా మాట్లాడారు. వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఎంజీఎం హాస్పిటల్ ప్రజలకు ఒక ప్రాణదాత లాగా పనిచేస్తుందని అందులో పని చేస్తున్న డాక్టర్లు సిబ్బంది అందరు కూడా నిరంతర సేవలు అందిస్తూ ప్రజలకు ప్రాణరక్షణ కల్పిస్తున్నారు.అదే విధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తూ వ్యాధులను కంట్రోల్ చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వలన వరంగల్ జిల్లా ఆరోగ్య జిల్లాగా చూడాలన్నది తన అభిప్రాయం అని తెలిపినారు. అంటు వ్యాధులు తగ్గుముఖములో ఉన్నా గాని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులలో వరంగల్ జిల్లా ఎక్కువ ముందు వరుసలో ఉంది. దానికి గల కారణాలను అన్వేషించి ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ పై పరీక్షలు చికిత్సలు అందించవలసిన అవసరం ఉంది అని సూచించారు. ప్రత్యేక సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ,నీరు, పరిసరాలు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని , ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలని అధికారులకు సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన ,పరిసరాల పరిశుభ్రత పైనఅవగాహన కల్పించి డెంగీ, మలేరియా బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. స్కూల్లలో,సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని.,దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు. సీజనల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నీరు నిల్వ ప్రాంతాలలో, ఖాళీ ప్లాట్లలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. అన్ని మెడికల్ ఇన్స్టిట్యూట్లో అన్ని అవసరమైన మందులు అందుబాటులో ఉన్నందుకు సంతృప్తి వ్యక్తం చేసినారు.అదేవిధముగా వరంగల్ జిల్లా లో ప్రత్యేక ముగా జరుగుతున్న "కిషోర రక్ష " కార్యక్రమమును అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి సాంబశివరావు, జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి, డిపిఒ, డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున,ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, డాక్టర్ మురళి, డాక్టర్ రామ్మూర్తి డాక్టర్ నరసింహ స్వామి, డాక్టర్ కిషన్, డాక్టర్ మోహన్ దాస్ డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య . అశ్విన్ ఆర్ఎంఒ, వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం వార్త

## జ్వరం రాగానే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలి

**-వర్షాకాలంలో వ్యాధుల భారిన పడకుండా చూసుకోవాలి**

**-పిహెచ్‌సీ వైద్యధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక**

**-గ్రామాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు**

కాటారం, ఆగస్టు 14, ప్రభాతవార్త




కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కాటారం, ఒడిపిలవంచ, బొప్పారం గ్రామాలలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. వర్షాల కారణంగాసీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి, డ్రై డేల గురించి అవగాహన కల్పించి గ్రామాలలో డ్రైడే నిర్వహించారు. గ్రామాలలోని ప్రజలు జ్వరం రాగానే ఆరోగ్య కార్యకర్తను గాని, ఆశా కార్యకర్తలను గాని వెంటనే సంప్రదించి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి జ్వరానికి సంబంధించిన అన్ని రకాల రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేసుకోవాలని తెలిపారు. అన్ని రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చేయబడతాయని తెలిపారు. కావున ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించి గ్రామాలలో డ్రైడే నిర్వహించారు. మురికి గుంటలలో నీళ్ల నిలువ ఉండరాదని, మురికి గుంటలో నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే మురికి గుంటలను పూడ్చివేయాలని సూచించారు. దోమతెరలు వాడాలని, మస్కిటో కాయిల్స్ వాడాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు. వైద్య శిబిరంలో ఒడిపిలవంచ సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ తిరుపతి రెడ్డి, చింతకాని సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, బయ్యారం ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, మహిళ హెల్త్ అసిస్టెంట్‌లు పద్మావతి, సుజాత, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఆశా కార్యకర్తలు, గ్రామాలలోని ప్రజలు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**-విద్యానికేతన్ కరస్పాండెంట్ వెంకటేష్ గౌడ్**

**-ఘనంగా విద్యానికేతన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు**

**-చూపరులను కనువిందు చేసిన చిన్నారుల నృత్యాలు**

కాటారం, ఆగష్టు 14, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల విద్యానికేతన్ పాఠశాలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు గోపిక, శ్రీ కృష్ణుడు వేషాధరణలో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం నృత్యాలు చేసి కనువిందు చేశారు. ఉట్టి కొట్టేందుకు పిల్లలు పోటీపడ్డారు. కేరింతలు కొడుతూ విద్యార్థులు ఆనందంగా గడిపారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాలను పిల్లలతో చేపట్టడం ద్వారా మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పవచ్చని, ఇది భవిష్యత్ తరాలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గోపిక, శ్రీ కృష్ణుడు వేషాధరణలో అలరించిన చిన్నారులను పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సుజరాణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యుత్ ఘాతుకంతో విద్యార్థులకు గాయాలు

**-జాతీయ జెండాకు రంగులు వేస్తున్న క్రమంలో ప్రమాదం**

**-గాయాలపాలైన విద్యార్థులను చికిత్సకై ఆసుపత్రికి తరలింపు**

మహదేవపూర్, ఆగష్టు 14, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ ఘాతుకంతో ముగ్గురు విద్యార్థులు గాయాలపాల య్యారు. ఆగష్టు 15న జండా వందరం కోసం జాతీయ జెండాకు రంగులు వేసేందుకు 8వ తరగతికి చెందిన శ్రీరామ్, సుంకరి నవనీత్, 6వ తరగతికి చెందిన దయ్యపు రామ్‌చరణ్ అనే ముగ్గురు విద్యార్థులు జెండా ఇనుప పైపును పై అంతస్థు నుండి కిందకు తీసుక వస్తున్న క్రమంలో పాఠశాల వెనుక భాగంలో ఉన్న విద్యుత్ తీగలకు పైప్ తగిలింది. దీంతో పైపును పట్టుకున్న ముగ్గురు విద్యార్థులకు విద్యుత్ షాక్ తగిలడంతో మెట్లపై నుండి కింద పడడంతో గాయాలపాలయ్యారు. ఉపాధ్యాయులు హుటాహుటిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లిలోని 100పడకల ఆసుపత్రకి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం.



## యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

**-యూరియా కొరత లేదు..రైతులు ఆందోళన పడొద్దు**

**-దఫాలుగా ఇండెంట్‌ల ద్వారా యూరియా పంపిణీ**

**-అందుబాటులో యూరియా నిల్వలు ఉన్నాయి**

**-మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ**

కాటారం, ఆగష్టు 14, ప్రభాతవార్త



యూరియా కొరత లేదని, ధపా ధపాలుగా ఇండెంట్‌ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు అందుబాటులోనే యూరియా నిల్వలు ఉన్నాయని కాటారం మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. వానకాలం సీజన్ 2025-26కు గాను 14వేల ఎకరాల పత్తి, 12వేల ఎకరాలలో వరి సాగుకు గాను మొదటి విడత యూరియా డోస్‌కు గాను 1170 మెట్రిక్ టన్నుల యూరియా అవసరము మేరకు ఇప్పటి వరకు వివిధ ధపాలలో మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకి 426మెట్రిక్ టన్నుల యూరియా (10,802 బస్తాలు) మిగతా మండంలోని డిసీఎంఎస్‌లు, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా 363మెట్రిక్ టన్నులు(9,204 బస్తాలు) మొత్తం 789మెట్రిక్ టన్నుల యూరియా(20,006 బస్తాలు) పంపిణీ కాగా, మిగిలినది ప్రైవేటు డీలర్లయిన మన గ్రోమోర్, ఇతర డీలర్లు(11025 బస్తాల యూరియా)ను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 1034మెట్రిక్ టన్నులు(40,235 బస్తాలు) రైతులకు మొదటి విడత యూరియా పంపిణీ కాగా, మిగిలిన 136మెట్రిక్ టన్నుల యూరియాకి ఈవారం ఇండెంట్‌గా వ్యవసాయ శాఖ నుండి మార్క్‌ఫెడ్‌కి అదేవిధంగా, రేక్‌పాయింట్ ద్వారా ప్రైవేట్ డీలర్లకి ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులు ఎవరూ కూడా ంఆదోళన చెందవద్దని ఎక్కడ కృతిమంగా యూరియా కొరత సూచించవద్దని వ్యవసాయ అధికారిణీ తెలిపారు.

## నిరుపేదలకు అండగా సంఘమిత్ర ట్రస్ట్..

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 14, ప్రభాతవార్త

సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసిన గోనెల రాజ్ కుమార్ తండ్రి కేశవులు ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ గురువారం పరకాలలో నివసిస్తున్న రాజ్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంఘమిత్ర ట్రస్ట్ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు, లెక్చరర్స్‌కు అత్యవసర సమయాలలో ఆర్థిక సహాయం అందించడానికి సంఘమిత్ర ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. లెక్చరర్స్ మొగిలి, రాజు, రాజశేఖర్, ప్రవీణ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 14 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రగతి మైదానంలో రేపు జరగబోయే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ నుండి కార్యక్రమం ముగిసే వరకు జరిగే అన్ని ఏర్పాట్లను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇస్తారు. ఈ కార్యక్రమంలో మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.వేదిక బ్యాక్‌డ్రాప్, పోలీసు సాయుధ దళాల మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం వంటి కార్యక్రమాల నిర్వహణ పగడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, డి.ఆర్.డి.ఏ., డ్వామా, వ్యవసాయం, సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మ సేద్యం, తదితర శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ ఆకర్షణీయంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయాచిత్ర ప్రదర్శనలు, అధికారులకు మరియు విఐపీలకు గ్యాలరీలు, మంచినీటి వసతి, వాహన పార్కింగ్ వంటి సదుపాయాలు పకడ్బందీగా ఉండాలని, వర్షం వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారెకు వినతి

దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని కోరుతూ సిఐటియు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు గురువారం అందజేశారు.మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ముందు అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కార్మిక సంఘాలతో కనీసం చర్చలు జరుపుకుండా నిర్ణయం చేయడం దురదృష్టమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైందిగా లేదని ఇది ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా పౌష్టికాహారం అందించే ఐసిడిఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు. ప్రీ ప్రైమరీపీఎం శ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోని నిర్వహించాలని, బోధనబాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని, విద్యవాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీలకు చెల్లించాలని, పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులురఘు, జ్యోతి, విజయలక్ష్మి, సుజాత, యశోద, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ ట్రాక్టర్‌తోనే చెత్త సేకరణ

చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

ఆర్థిక ఇబ్బందులతో గ్రామ పంచాయతీ సతమతం అవుతుండగా గ్రామంలో పారిశుద్ద్యం, చెత్త పేరుకుపోయింది. దీంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ సరిగ్గా పనిచేయక పోవడంతో స్పందించిన గ్రామ సర్పంచ్ తన సొంత ట్రాక్టర్‌నే చెత్త సేకరణకు వినియోగించిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం నెలకొంది. స్థానిక గ్రామపంచాయతీ ట్రాక్టర్ మరమ్మత్తులతో పాడై మూలన పడింది. నిధులు లేకపోవడంతో మరమ్మత్తులు చేయించలేక పోయారు. దీంతో గ్రామంలోని వాడలు, ప్రధాన రహదారుల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది.



దీంతో జోరు వర్షాలతో పారిశుద్ద్యం పేరుకుపోవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు స్పందించిన గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకులు కుండె మల్లయ్య ముందుకు వచ్చారు. తన సొంత ట్రాక్టర్‌నే గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించి చెత్త సేకరణ చేపించారు. పదవులు ఉన్నా లేకున్నా ఎలాంటి స్వార్థం లేకుండా మాజీ సర్పంచ్ సేవా దృకృథంతో ముందుకు రావడం పట్ల గ్రామస్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేసి మాజీ సర్పంచ్‌ను ప్రశంసించారు. కాగా ఎడతెరిపి లేని వర్షాలతో పారిశుద్ద్యం పేరుకుపోయినందున తక్షణమే పారిశుద్ధ్య నివారణ పనులు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు గురువారం రేషన్ కార్డుల పంపిణి చేపట్టారు. ఇటీవలే ప్రభుత్వం గ్రామంలో అర్హులైన 75మంది కుటుంబాలకు నూతన కార్డులను మంజూరి చేసింది. అట్టి కార్డులను నెక్కొండ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకే పథకాలు విడుదల చేస్తుందన్నారు. పది సంవత్సరాల పాటు కొత్త రేషన్ కార్డులు రాక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పూదోట అర్లయ్య, ఎండి నిజాం, పంచాయతీ కార్యదర్శి మమత, సిబ్బంది, స్థానికులు, యాకూబ్‌పాషా, మల్లవరపు ఇన్నయ్య, ఎద్దనపల్లి జయరాజు, కొండవీటి అంతయ్య, మంద నరేష్, మంద విజయ్, బేడ దేవ్య, బాలస్వామి, పాల్గొన్నారు.

## ధర్మసమాజ్‌పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



ధర్మసమాజ్‌పార్టీ చెన్నారావుపేట నూతన అధ్యక్షుడిగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన అలువాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వ్యవస్థాపకులు డా.విశారదన్ మహారాజు ఆదేశాల మేరకు సభ్యులు నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కేశపాక వంశీ, ప్రధాన కార్యదర్శిగా సామ్యేల్, కార్యదర్శిగా చెరుపల్లి అఖిల్, మంతెన బాబు, కోశాధికారిగా పసునూరి రఘు, సోషల్ మీడియా ఇంచార్జిగా శ్రావణ్‌కుమార్, సభ్యులుగా, దిలీప్, రాజు, శ్రావణ్, శేఖర్, సాగర్, బాబులు ఉన్నారు.కాగా తనపై నమ్మకంతో మండల పార్టీ బాధ్యతలు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ జిల్లా రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జయముఖి కళాశాలలో ఫోటో గ్యాలరీ ప్రదర్శన

చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త




స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఫోటో గ్యాలరీ ప్రదర్శన చేపట్టారు. విభజన విదీషిక స్మృతి దినోత్సవం సందర్భంగా 1947లో జరిగిన దేశ విభజనకు సంబంధించిన అరుదైన ఫోటోలు నాటి ప్రజల కష్టాలు, అమరవీరుల త్యాగాలు సంస్కృతి బిన్నత్వంలో ఏకత్వం వంటి ఎన్నో అంశాలకు సంబంధించిన ఫోటోలను ప్రదర్శించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వాటిని ఆసక్తిగా తిలకరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వీరులకు నివాళ్లర్పించారు. కళాశాల ఓఎస్‌డి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ ఎండి. హమీద్‌పాషా, వివిధ విభాగాల అధిపతులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు

చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలలో మిగిలిన సీట్లకు చివరి సారిగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చిట్టె జ్యోతి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 20 సీట్లు, ఆరు నుండి 9 వరకు 40 సీట్లు మిగిలి ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ఆర్థిక, వైద్య, మరియు భారీ నీటి పారుదల శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు తిరిగి సిద్దిపేటకు వెళుతున్న క్రమంలో రుద్రగూడెం గ్రామం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్యర్యంలో గురువారం ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగచారి, మాజీ జడ్పీటీసీ బానోతు హరినాథ్ సింగ్, పాక్స్ వైస్ చైర్మన్ తక్కల్లపల్లి మోహన్ రావు,మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు ఘన తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

దుగ్గొండి, ఆగస్టు 14, ప్రభాతవార్త

నర్సంపేట గ్రీన్ స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వస్తున్న సందర్భంగా గురువారం మండలంలోని గిర్నిబావిలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బోకేలతో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు సింగతి రాజన్న, పిండి కుమారస్వామి, శంకేశి కమలాకర్, ఇట్టబోయిన స్వామి, ఇటుకాల స్వామి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల రాజు, వంగేటి అశోక్, తోటకూరి రాజు, జనార్ధన్‌రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గొండి మండల కాంగ్రెస్ ఐఎన్‌టియుసి ఆటో కార్మిక సంఘం ఎన్నిక

దుగ్గొండి, ఆగస్టు 14, ప్రభాతవార్త



దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఆటో కార్మిక సంఘం ఐఎన్‌టియుసి నూతన కమిటిని ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు ద్యాగం శివాజీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అలువాల రాజు, కొలిపాక కోటిలింగం, భూక్య సతీష్, ప్రధాన కార్యదర్శి నేదూరి రాజేశ్వర్‌రావు, కార్యదర్శి గుండెబోయిన చిరంజీవి, సహాయ కార్యదర్శి కిష్టోజు సాంబచారి, కార్యదర్శి అంబరగొండ రాజబాబు, కార్యనిర్వాహణ అధికారి వెండి సూర్య, కమిటీ సభ్యులు జనగాం మహేష్, మాదాసి సూరయ్య, ఏసిక దేవేందర్, దండు శ్రీనివాస్, గుండెబోయిన రాజు, బొడిగె చిరంజీవి, గొర్రె నవీన్, మంద అశోక్, మణికంఠ, సలహాదారులుగా గైని భ్కార్, నేదూరి రాజశేఖర్, రాంపాక భాస్కర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ ఆధ్వర్యంలో ఎన్నికయ్యారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్పూర్తిని కొనసాగిద్దాం

చిన్నగూడూరు ఆగస్టు 14. ప్రభాత వార్త :



సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమ స్పూర్తిని కొనసాగించాలని గోప ( గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని దాశరధి సెంటర్లో గోప మండల కమిటీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్ (సమర్ధ )ఆధ్వర్యంలి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగాటీ్జ పాపన్న పూర్వపురంగల్ జిల్లా కిలాసపూర్ గ్రామంలో జన్మించాడు. మారుమూల గ్రామం గీతా కార్మిక కుటుంబంలో పుట్టి 16వ శతాబ్దంలో దొరలు,జాగీర్దారులు, మొగల్ సైన్యాన్ని ఎదిరించి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ గోల్కొండ కోటకు రాజయ్యాడు. నాటి పాలకుల ఆకృత్యాలు మితిమీరిపోవడంతో వారి నుంచి ప్రజలను కాపాడాలని 12 మంది గిరిల్లా సైన్యంతో మొదలై తిరుగుబాటు ప్రారంభించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నది. ఆ మోడీని ఆశయ సాధన కోసం ప్రతి గౌడ బంధువు కృషి చేయాలని తెలిపారు. ఆర్ యాకయ్య గౌడ కులస్తుల చరిత్రను పాట రూపంలో గౌడ కులస్తుల చరిత్ర ను తెలియజేశాడు ఈ కార్యక్రమంలో గోప డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు కొమురెల్లి. జిల్లా యువజన సంఘం కార్యదర్శి గాడి పెల్లి అనిల్ స్థానిక గౌడ సంగం నాయకులు మల్లేష్ వీరన్న భద్రయ్య వెంకన్న జీవన్ రవి రమేష్ యాదగిరి సుధీర్ సారయ్య తదితరులున్నారు

# జాతీయ పతాకం మన గౌరవం

**భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**భూక్య జవహర్ లాల్**

**ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని లక్ష్మీ దేవిపేట గ్రామంలో గురువారం భాజపా మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూక్య జవహర్ లాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీకి పాఠశాల విద్యార్థులు, యువత, భాజపా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా హాజరై దేశభక్తి నినాదాలతో జాతీయ జెండాలను పట్టుకొని తిరంగా ర్యాలీ ప్రదర్శన చేశారు. ర్యాలీ అనంతరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూక్య జవహర్ లాల్




మాట్లాడుతూ.. జాతీయ పతాకం మన గౌరవమని, మన స్వేచ్ఛకు ప్రతీక అని, మన త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదు, ఇది మన త్యాగాలు, ఐక్యత, గర్వానికి ప్రతిరూపం అని, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్రం తీసుకొచ్చారని, వారి కలలను సాకారం చేయడం మన బాధ్యత అని, ఆపరేషన్ సింధూర్ ద్వారా మన సైనికుల విజయం భారతీయులు చిరకాలం గుర్తుండి పోయే విధంగా రాబోవు తరాలకు సైతం ఆపరేషన్ సింధూర్ తెలియజేయాలని, ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగురవేయడం ద్వారా మన దేశభక్తిని, ఐక్యతను ప్రపంచానికి చూపుదామని, పతాక గౌరవం కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమంతుల రవీంద్రచారి, జిల్లా హర్ ఘర్ తిరంగా కన్వీనర్ నగరపు రమేశ్, సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, సీనియర్ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి సూర్య దేవర విశ్వనాథ్, రవి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డి శ్రీనివాస్, కారుపోతుల దేవేందర్, నాగేశ్వరరావు, ధరంసింగ్, కాసర్ల సురేశ్, సంతోష్, రామగిరి శ్రీనివాస్, మమన్, శ్రీధర్, సోనాసింగ్, శరత్, గిరిబాబు, శివకుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండల కేంద్రంలోని వేదవ్యాస ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు ఆధ్వర్యంలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినీలు గోపికలుగా, విద్యార్థులు శ్రీకృష్ణుడిగా వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అలరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలు విద్యార్థులు అందరూ సంబరంగా సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ రెడ్డి, ఏవో రాజయ్య, ఉపాధ్యాయులు సమ్మయ్య, ఖయ్యూమ్ ఖాన్, భవాని, అనూష, ప్రత్యూష, మాలతి, శైలజ, మేఘన, కృష్ణవేణి, రామ్మోహన్, జైపాల్, అక్షిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 18న స్పాట్ అడ్మిషన్లు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని జవహర్ నగర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఈనెల 18న స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు చదివే విద్యార్థినీ లకు హాస్టల్ సదుపాయం కలదని, ఐఐటీ నీట్ మరియు ఈఏపిసెట్ లాంటి పోటీ పరీక్షల కోసం ఫిజిక్స్ వాలా మరియు ఖాన్ అకాడెమీ లాంటి ఆన్లైన్ కోర్స్ లను ఉచితంగా అందించడం జరుగుతుందని, స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 18న చివరి తేదీ అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం కృష్ణ తెలిపారు.

## అక్రమంగా పశువుల రవాణా చేస్తున్న 2 బొలెరో వాహనాలు పట్టివేత

**కేసు నమోదు**

**పశువులను గోశాలకు తరలించిన పోలీసులు**

ప్రభాతవార్తఏటూరు నాగారం ఆగస్టు 14 :



అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న రెండు బొలెరోవాహనాలను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజ్ కుమార్ గురువారం తెలిపారు .ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంమండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద గురువారం తెల్లవారు జామున తాను మరియు పి ఎస్ ఐ నరేష్ పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీలు చేయుచుండగా చర్ల నుండి కొమ్మాలకు అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు బొలెరో వాహనాలు( టీఎస్24 టి9203, టీజీ24 టి0482) పట్టుకొని ,బండి వంశీ , ఆంబోతు విజేందర, గుగులోతు చంద్రు , ధరం సోత్ శీను లపై మరియు వాహనాలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.పశువులను గోశాల కు తరలించడం జరిగిందన్నారు ,పి ఎస్ ఐ నరేష్ ,మరియ పోలీసు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాబాజీ కానిస్టేబుల్ లు అజయ్, హరీష్, లక్ష్మ నాయక్ తదితరులుపాల్గొన్నారు.

## అర్థం లేని ఆదివాసుల చావులు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త,



వేల కోట్ల రూపాయలు గిరిజన ఉప ప్రణాళిక నిధుల కేటాయింపులు ఏమయ్యాయని ఆదివాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు అడవిబిడ్డలకు మౌలిక సదుపాయాలు అయిన రోడ్లు, పాఠశాల, త్రాగు నీరు కల్పించడంలో విఫలం అవుతున్న నేపథ్యంలో నే ఇర్ప లక్ష్మి లాంటి వారి చావులు అనేకం జరుగుతున్నాయని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆశా వర్కర్ గా పనిచేస్తున్న ఇర్ప లక్ష్మి బుధవారం తన విధులు నిర్వర్తించు కోని తన స్వ గ్రామమైన లక్ష్మి పురం గ్రామానికి బయలు దేరింది. ఈ క్రమంలో నే లక్ష్మి పురం గ్రామానికి మొట్ల గూడెం గ్రామానికి మధ్యలో వాగు ఉన్నది. ఈ వాగు దాటే సమయం లో వాగు ఉధృతికి వాగులో పడి చని పోయినట్టు మృతురాలు లక్ష్మి తమ్ముళ్లు అయిన కుర్సం ఎడమయ్య,, లక్ష్మయ్య మీడియా కు వివరించారు. వెంకటాపురం మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్లు దూరం లో ఉన్న లక్ష్మి పురం గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేదు. గ్రామం చుట్టూ వాగులు ఉన్నాయి. వానాకాలం వచ్చిందంటే బాహ్య ప్రపంచానికి దూరంగా ఉండాల్సిందే అని గ్రామ ఆదివాసీలు వాపోతున్నారు. వేల కోట్ల రూపాయలు గిరిజన ఉప ప్రణాళిక నిధులు పక్క త్రోవ పడుతున్నాయని ఆదివాసీ సంఘాలు మండిపడుతున్నాయి. గతంలో ఇదే వాగులో పడి తన తండ్రి చంద్రయ్య కూడా మరణించినట్టు గ్రామ ఆదివాసీలు తెలుపుతున్నారు. వానాకాలం వస్తే బిక్కు బిక్కున ఉండే ఈ గ్రామ ఆదివాసీలు రోగాల భారిన పడి కూడా మరణిస్తూ ఉన్నారని ఆదివాసీల చావులకు అర్థం లేకుండా పోతోందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## బిటి రోడ్లను నిర్మించాలి

**ఎస్ సి సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్**

అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు14

మండలంలో చింతిర్యాల క్రాస్ రోడ్డు నుండి పాత చింతిర్యాల వరకు, అలాగే ఆనందాపురం నుండి కట్టవారిగూడెం వరకు బీటీ రోడ్లను మంజూరు చేయాలని పినపాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నిర్మించినప్పుడు తిరిగిన భారీ లోడ్ ల వల్ల, ఇసుక రవాణా వలన ఈ రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని,రహదారి 4 గ్రామ పంచాయతీల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని,ఈ రోడ్లకు 7.5 కి మీ విస్తీర్ణంతో 2.42 కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంబంధిత శాఖకు ప్రపోజల్స్ పెట్టామని, కానీ నూతన ప్రభుత్వం వచ్చి 20 నెలలు అయినా గాని దీనిని పట్టించుకోవట్లేదు అని. తక్షణమే ఈ రోడ్లను నిర్మించాలని ఆయన

## అమరుల స్ఫూర్తితో హక్కులను సాధించుకుందాం

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తాం**

**ఏజెన్సీ లో రద్దు చేసిన గీత సొసైటీ లను తక్షణమే పునరుద్ధరణ చేయాలి**

**కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు బోనగాని సారయ్య గౌడ్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడినఅమరుల స్ఫూర్తితో హక్కులను సాధించుకుందామని, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు బోనగాని సారయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండే బోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం గీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సారయ్య గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని, అమరుల యాధిలో భాగంగా ఆగస్టు 2 నుండి 18 వరకు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట,పసర రాంపూర్ మెద్దులగూడెం తక్లా మండవ వరకు భారీగా ర్యాలీ నిర్వహించమన్నారు. కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ఏజెన్సీ సొసైటీలపై ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో మాట్లాడిన మాటలను, ఇప్పుడు నిజం చేయాలని, రద్దయిన సొసైటీ పునరుద్ధరణ చేసి, గీత కార్మికులకు సభ్యత్వం కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. అన్ని సొసైటీలకు చెట్ల పెంపకానికి భూమి కొనివ్వాలని, మెడికల్ బోర్డు విధానాన్ని సులభతరం చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా సైట్ ఓపెన్ చేసి వృత్తి పింఛన్ మంజూరు చేయాలని, టూవీలర్ ద్విచక్ర వాహనాలు, ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అమరులస్ఫూర్తితో కల్లుగీత కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో రుద్రబోయిన మల్లేష్ గౌడ్, మద్దెలఅయిలుమల్లుగౌడ్, చెవుగాని అంజనేయులు గౌడ్, బండపెల్లి సాంబయ్య గౌడ్, వడ్లకొండ యాకయ్య గౌడ్, బాలగోని రవి గౌడ్,కాసగాని స్వామిగౌడ్,వేముల కృష్ణగౌడ్,మరికంటి సింహాబలుడుగౌడ్, గండు రాంబాబు గౌడ్,జక్కు భిక్షపతి గౌడ్,మేరుగు సత్యనారాయణ గౌడ్, పూజరి సారంగం గౌడ్, పెరుమాండ్ల రవి గౌడ్, కొన్నెచంద్రయ్యగౌడ్,ఎరుకల సారయ్య గౌడ్, గోపగాని రాజు గౌడ్, మద్దెల నాగరాజు గౌడ్, గుండేటి కుమారస్వామి.బుస్సాపూర్ సొసైటీ అధ్యక్షులు రాజుగౌడ్ తో పాటు 100 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

# పట్టుకోండి చూద్దాం

**జంపన్నవాగులోఇసుక దొంగలను కట్టడిచేయరేం**

**ఇందిరమ్మ ఇండ్లపేరుతో ఇసుక అమ్మకాలు**

**దొరుకుతె,దొంగ లేకుంటె దొరగ చలామని**

**ఆ సార్లు మనోళ్లె ఏమనరు కథా**

**పోనీ ట్రాక్టర్లు, లారీలు వే బిల్లు బరాబరె**

**పోయెదంతా వాల్లకెగుల్లవుతున్న జంపన్నవాగు**

**ఆదివాసిలను అణచివేత,**

మేడారంప్రభాతవార్త ఆగస్టు 14



పట్టుకోండి చూద్దాం అనేవిదంగా జంపన్నవాగులో ఇసుక తవ్వాకాలు చేస్తున్నారు. చేట్టుపేరుచెప్పి కాయలు అమ్ముకున్న చందంగా ఇసుక ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తున్నారని, ఆదివాసీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొందరువ్యక్తులు వారికిగల ట్రాక్టర్లలో ఇసుకను తీసుకెల్లుతున్నారు. కొత్తురు, జంపంగవాయి, కొత్తూరు కాజువే అవతల చెట్లలో, ఇసుకను జె సి బి మిషన్లతో తవ్వకాలు చేస్తున్నారు. ఊరట్టం కాజువెకు పక్కనె వాగునుంచి ఒడ్డున పోసి ట్రాక్టర్లతో రవాణచేస్తున్నారు పేరుకె వే బిల్లు పోయెది కావలసిన వాల్లకె, చెట్టుపేరుచెప్పి కాయలమ్ము కునె చందంగా ఇసుకరవాణా జరుగుతుందని, స్థానికులు అంటున్నారు ,జంంన్నవాగులోచిలకలగుట్ట సమీపంలో,, మామిడి చెట్లవద్ద నుంచి పర్లాంగు దాక వాగులో తవ్వకాలు చేస్తున్నారు. అడ్డూ అదుపులేకుండా ఇసుకను తరలీస్తున్నారు.

**భూగర్భజలాలకు విఘాతం**

జంపన్నవాగులో ఇసుక తరలింపుతో భూగర్భజలాలకు విఘాతం ఏర్పడుతుందని ఆదిసీలు, పూజారులు ఆరోపిస్తున్నారు. సొమ్మొకడిది, సోకుమరొకడిది అనే చందంగా ఇసుకను తరలిస్తు సొమ్ముచేసుకుంటున్నారు. ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు అడుగంటిపోయె ప్రమాదం ఉందని అంటున్నారు. జంపన్నవాగు భూములేమో ఆదివాసీలవి, పర్సంటేజిలకు ఆషపడిన అధికారులు ఇతరుల పేరుతో అనుమతులు ఇవ్వడం వెనుక అంతర్యం ఏమిటని ఆదివాసీలు ప్రశ్నిస్తున్నారు. స్తానికుల నిర్మించుకునె ఇండ్లకు ఇసుక కావాలంటె నేమో, అనుమతులు ఇవ్వడం లేదు. వేరేవాల్లకు ఇసుకకావాలంటె ఇసుకకు అధికారులు అనుమతులు ఇస్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. మేడారం గ్రామస్థుడు పూజారి సిద్దబోయిన సురేందర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన జంపన్నవాగులో అక్రమ ఇసుకతరలింపు ను నిలిపివేయాలని సమ్మక్కపూజారి సిద్దబోయిన సురేందర్ కోరారు...

**అడ్డూ అదుపులేని ఇసుక రవాణా**

జంపన్నవాగులోని ఇసుకను అడ్డు అదుపులేకుండా తరలిస్తున్నారు. జంపన్నవాగులోని ఇసుకనిల్లలపై దుండగులు కన్నేశారు. జె సి బి మిషన్లతో తవ్వకాలు యదేశ్చగా చేస్తున్నారు. ట్రాక్టర్లలో తరలిస్తూ వాగు ఒడ్డున గుమ్మరిస్తు, లారీలలో నింపుకుని పగలు, రాత్రి అనకుండా తరిలిపోతుంది. ఇదేమిటని అడిగేవాల్లే లేకుండాపోయారు. వేలాదిరూపాయలు ఆదాయం ప్రభుత్వానికి గండికొడుతున్నారనె విమర్శలు వస్తున్నాయి. కొత్తూరు కాజువే వైపున వాగులో తవ్విఖాళీచేశారు ఇప్పడేమో చిలకలగుట్ట వైపున, ఊరట్టంకాజువే సమీపంలో వాగులో ఇసుకతవ్వుతున్నారు.

# పింగిలి కళాశాలలో ముగిసిన రెండు రోజుల హిస్టరీ సదస్సు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగష్టు 14 :




స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కాకతీయాస్ టెంపుల్స్ ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ అనే అంశంపై రెండు రోజుల హిస్టరీ రాష్ట్ర స్థాయి కార్యశాల నేడు ఘనంగా ముగిసింది.కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్ర మోళి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ కే యూ కళాశాల, కాకతీయ యూనివర్సిటీ , మాట్లాడుతూ కాకతీయ త్రికూటాలయాలు శివ కేశవుడు, సూర్య దేవ ప్రాధాన్యతను తెలియ జేస్తున్నాయనీ, అద్భుత శిల్పాలతో కూడిన అనేక దేవాలయాలు వారి శిల్ప కళా వైభవానికి నిదర్శనమని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొ. బి.చంద్రమోళి మాట్లాడుతూ కాకతీయుల దేవాలయాలు శిల్పకళా వైశిష్టం ఈ రెండు రోజుల కార్యశాల ద్వారా తెలియ జేయడంలో సఫలీ కృతులమయ్యామన్నారు.కార్యక్రమంలో గౌరవ అతిథిగా కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్) హన్మకొండ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి . శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయుల శిల్పకళా వైభవాన్ని ఈ వర్క్ షాప్ తెలియజేయడంజరిగిందని , కాకతీయుల వేయిస్తంభాల గుడి,రామప్ప దేవాలయం మొదలైన మరెన్నో నిర్మాణాలు ప్రపంచ ప్రఖ్యాతమైనవని,యునెస్కో కాకతీయ శిల్పకళకు గుర్తింపు నివ్వడం మనందరం గర్వించ దగిందని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసిన జి డి సి బడంగ్ పేట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ కాకతీయుల దేవాలయాల శిల్పకళ ప్రసిద్ధిగాంచిందనీ, అది తెలంగాణ వారసత్వ సంపదని వాటిని మనందరం కాపాడు కోవాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసిన జి డి సి వర్ధన్నపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోచయ్య మాట్లాడుతూ వరంగల్లు కోటలోని శిల్పాలు , కుషుమహల్,స్వయంభు దేవాలయం మొదలయినవి కాకతీయుల ఔన్నత్యానికి ఒక మచ్చు తునకలని అన్నారు.కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసిన జీ డి సి గంభీరావ్ పేట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. విజయలక్షి ్మ మాట్లాడుతూ కాకతీయుల శిల్పకళకు నిలయం రామప్ప దేవాలయం.అందులోని అనేక శిల్పాల సౌందర్యం, సాంకేతికతను యునెస్కో గుర్తించడం కాకతీయుల ప్రాధాన్యతను తెలియ జేస్తుందని,కాకతీయుల పాఖాల, రామప్ప సరస్సుల నిర్మాణం వారి గొప్పతనాన్ని తెలియజేస్తాయన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న టి హెచ్ సి ఫార్మర్ జనరల్ సెక్రటరీ డా..వీరేందర్ మాట్లాడుతూ కాకతీయుల చరిత్ర ప్రపంచ ప్రసిద్ధిగాంచినదని వారి దేవాలయ శిల్పనిర్మాణం విశిష్ట మైనదని అన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఇంటాక్ కో కన్వీనర్ పింగిళి అనురాధ రెడ్డి మాట్లాడుతూ కాకతీయుల కళలకు నిలయంగా, కేంద్రంగా తెలంగాణ వెలుగొందు తున్నదని అన్నారు.హెరిటేజ్ యాక్టివిస్ట్ అరవింద్ ఆర్య మాట్లాడుతూ కాకతీయుల దేవాలయాల నిర్మాణం , శిల్పకళ విశిష్టత అద్భుతమైనదని వాటిగురించి ఎంతచెప్పినా తక్కువేనన్నారు. సదస్సు కన్వీనర్ !! ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కొలిపాక శ్రీనివాస్ వర్క్ షాప్ రెండు రోజుల నివేదికను తెలియ జేశారు. కోఆర్డినేటర్ డా. సౌందర్య జోసెఫ్ కు ఇతర అధికారులను పింగిలి కళాశాల వర్క్ షాప్ లో భాగంగా క్షేత్ర పర్యటన కొరకు కన్వీనర్ డా. కొలిపాక శ్రీనివాస్ న ే త ృ త ్ వ ం ల ో విద్యార్థులు, పరిశోధకులు, అధ్యావకులు ,చరిత్రకారులు,ఔత్సాహికులు కాకతీయ శిల్పకళకు నిదర్శనాలైన ఖిలా వరంగల్, వరంగల్ లోని పురావస్తు ప్రదర్శనశాల,హనుమకొండ లోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు.హెరిటేజ్ ఆక్టివిస్ట్ అరవింద్ ఆర్య కాకతీయుల శిల్పకళా నైపుణ్యం,ప్రాధాన్యతను క్షేత్ర పర్యటనలో చక్కగా వివరించారు. రెండు రోజుల కార్యశాలలో పాల్గొన్న వివిధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, చరిత్రకారులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి డా .సామ్యూల్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా డా.పి.పద్మ వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.. జి.సుహాసిని, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా. డి.సురేష్ బాబు, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ,అధ్యాపకులు పి డి సుజాత, మధు,ఉదయశ్రీ, వివిధ విభాగాల అధిపతులు ,ఉపన్యాస కులు,వివిధ కళాశాలల అధ్యాపకులు చరిత్రకారులు,పరిశోధకులు, విద్యార్థులు,ఔత్సాహికులుపాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# సమ్మయ్య కుటుంబానికి పరామర్శ

**జర్నలిస్టుసంఘాలు, రాజకీయ నాయకులు,ఘననివాళులు,**

**ప్రజాసంఘాలు, అన్నివర్గాల ప్రజలు,**

**సిపిఎం పార్టీనేతలు ప్రగాడసానుభూతి**

**కుటుంబ సబ్యుల పరమార్స**

మేడారం ప్రభాతవార్త ఆగస్టు 14

ప్రజల యాదిలో నిలిచిన తమ్మళ్లసమ్మయ్య దశదిన కర్మ జాతరను



తలపించెవిదంగా సాగింది. గుండెనొప్పితో ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలసిందె. గురువారం ఆయన దశదినకర్మను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రజాసంఘాలు, రాజకీయనాయకులు పెద్ద ఎత్తున హజరయ్యారు. తాడ్వాయి ప్రెస్ క్లబు సంఘం, ములుగు, ఏటూరునాగారం, మంగపేట, జర్నలీస్టుసంఘాలు, నవతెలంగాణా పత్రిగ నిర్వహకులు, ఘనంగా నివాళులు అర్పించారు. సి పి ఎం పార్టీ నేతలు, సి ఐ టి యు నేతలు, అంగన్ వాడి సంఘం సబ్యులు, అన్నివర్గాల ప్రజలు తనప్రగాడ సానుభూతిని తెలిపారు. తమ్మళ్లసమ్మయ్య బార్య,కూతుర్లను పరమార్సించి ఓదార్చారు. సమ్మయ్య సేవలు మరువలేని వని కొనియాడారు .ప్రతొకరిని పలుకరించేదని, అందరికి నోట్లొ నాలుకవలెనె మెదిలేదన్నారు. సమ్మయ్య మృతి అటుపత్రికా రంగానికి, ఇటు ప్రజలకు, గౌడసంఘానికి తీరనిలోటుగ మిగిలిందన్నారు. ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాల నేతలు మాట్లాడుతు సమ్మయ్య విజ్ఞాన వంతుడని, స్నేహబావం కలిగిన ప్రతిభవంతుడన్నారు ఆయన అకాలమరణం మరచిపోలేకపోతున్నారని తెలిపారు. సమ్మన్న జ్ఞాపకాలు అందరిలో నిలిచి ఉంటాయన్నారు. మండలవ్యాప్తంగా కాకుండా, ములుగుజిల్లా నుంచి అన్నిమండలాలకు చెందిన ప్రముఖులు హజరయ్యరన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ,వరంగల్ ఉమ్మడిజిల్లాల నుంచి అదికసంఖ్యలో తరలివచ్చారు.

# కాంట్రాక్టు కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని నిరసన

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద షెడ్డును, బాత్రూం సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నాడు ధర్నా చేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్‌లు మాట్లాడుతూ సింగరేణిలో అత్యున్నతస్థాయి అధికారులు ఉండే ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో గత ఐదు, ఆరు నెలల క్రితమే రిప్రజెంటేషన్ చేసి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎండాకాలం, చలికాలం, మరియు వర్షాకాలంలో సైతం ఉదయం పూట డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సరైన సౌకర్యాలు లేక కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్పొరేట్ సివిల్ అధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, వై రాజు, చుక్కయ్య,ఆదిలక్ష్మి, మణెమ్మ,రాజేష్,విజయ్, వెంకటేశ్వర్లు,రాము, తదితరులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డ్ ల ద్వారా డబ్బులు ఇప్పిస్తానంటూ లక్షల్లో డబ్బు స్వాహా

**ఆగస్టు 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: క్రెడిట్ కార్డ్ ల ద్వారా కమిషన్ తీసుకోకుండా డబ్బులు ఇప్పిస్తాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బు స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు బుధవారం రోజున అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు తాను ట్రాన్సక్షన్ కి ఉపయోగించిన హెచ్ పి కంప్యూటర్ మానిటర్ డెల్ సిపియు హెచ్ డి ఎఫ్ సి స్వయిపింగ్ మిషన్ మరియు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి పి. నరసింహా రావు వివరాలను వెల్లడిస్తూ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన నిందితుడు నేరెళ్ళ అరుణ్ తండ్రి: సదానందం (31) అను అతడు 2023 వ సంవత్సరంలో హన్మకొండ లోని రాయపురలో భద్రకాళి డిజిటల్ సేవ షాప్ పెట్టి తన యొక్క షాపులో ఆన్లైన్ అప్లికేషన్స్ చేసేవాడు సంవత్సరంనర పాటు వారికి నమ్మకంగా ఉంటూ వారి క్రెడిట్ కార్డ్ బిల్లులు కట్టుతు మరియు క్రెడిట్ కార్డులు స్వైప్ చేస్తూ ఆలా బాధితుల




డబ్బుల నుండి తన యొక్క క్రాప్ లోన్, తన అప్పులు కట్టి మరియు తన కుటుంబ సభ్యులకు కూడా డబ్బులు అడ్జస్మెంట్ చేస్తూ కష్టమర్ల క్రెడిట్ కార్డుల నుండి సుమారుగా 28 లక్షల రుపాయలు వాడుకున్నాడు. కష్టమర్లు తరుచు ఫోన్ చేయడంతో వారికి రేపు మాపు అంటూ దాటవేస్తూ వచ్చాడు. ఆ తరువాత తనవల్ల కాకపోవడంతో కొన్ని రోజులు ఎటైన వెళ్లిపోతే కష్టమర్లు మరచిపోతారు అనుకోని తను వేసుకున్న పథకం ప్రకారం తన షాప్ క్లోస్ చేసి వెళ్లి ఇన్ని రోజులు విజయవాడలో ఉన్నాడు. ఈ రోజు తన షాప్ వద్దకు వచ్చి, షాప్ ఖాళీ చేస్తుండగ పోలీసులు నిందితుడి పట్టుకోని అదుపులోకి తీసుకోని, విచారించగా నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**పరకాల ఆగస్ట్ 14 (ప్రభాత వార్త)**

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పేర్కొన్నారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని అన్నారు. గురువారం పట్టణం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాళీ ప్రసాదరావు, సంతోష్ కుమార్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి భారతీయుడు తమ ఇండ్లపై జాతీయ జెండా ఎగరేయాలని అలాగే ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే



భారత్ ధైర్య సాహసాలు, శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగి పోతుందన్నారు. అందుకే పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు.అందులో భాగంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు.

## మెడికల్ కాలేజీ అధికారుల నిర్లక్ష్యమే

**ఆగస్టు 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మెడికల్ కాలేజీ అధికారుల నిర్లక్ష్య ఫలితంగానే గత మూడు రోజులుగా కార్మికులు సమ్మెబాట పట్టారని దీనికి జిల్లా యంత్రాంగం మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ బాధ్యత వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు, గురువారం హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద గత మూడు రోజులుగా విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్న కాకతీయ మెడికల్ కాలేజీలోని మెన్స్, ఉమెన్స్ హాస్టల్లో పనిచేస్తున్న 86 మంది కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సమ్మె కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ వర్కర్స్ ఎంప్లాయిస్



యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే యాదవ్ నాయక్, సిఐటియు మెడికల్ కాలేజీ యూనియన్ నాయకులు అల్లం రమేష్, అతీక్, ప్రశాంత్, పరమేష్, సుమన్, రాణి, కవిత, రాజకుమారి, సునీత, ప్రకాష్, రవి,బాబు, రమేష్, రాజేష్, శ్రీనివాస్ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 14**

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు ఈరోజు రాయపర్తి పట్టణానికి చెందిన పోగులకొండ కుమారస్వామి, తల్లి గత కొద్దిరోజుల క్రితం మరణించగా ఈ రోజు వారి చిత్రపటానికి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసినా.. అనంతరం పోగులకొండ ఈశ్వరమ్ గత కొద్దిరోజుల క్రితం మరణించగా ఈరోజు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినా..జోనుగోని బిక్షపతి తల్లి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, కోతి వీరన్న, మల్యాల నరసింహమూర్తి, రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్, కసర బోయిన శ్రీనివాస్, పోగులకొండ రాజు, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు మండలాలకు నిరంతరాయంగా

**కొత్తగూడ ఆగస్టు 14 ప్రభాతవార్త**



రెండు మండలాలకు కరెంట్ ఇబ్బందులు తొలిగించేలా నిరంతరాయంగా 33 కెవి విద్యుత్ లైన్ ను అందుబాటులో తేవడం జరిగిందని సి,ఇ రాజు చౌహాన్ అన్నారు. గురువారం మండలం లోని సాదిరెడ్డి పల్లి లో 33 కెవి విద్యుత్ ను స్థానిక సబ్ స్టేషన్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంగళవారి పేట పీడర్ నుండి అదనంగా 33 కెవి విద్యుత్ లైన్ అందుబాటులో కి రావడంతో ఏజెన్సీ మండలలకు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని అన్నారు. 33 కెవి విద్యుత్ లైన్ ద్వారా కొత్తగూడ గంగారం మండలలకు ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఆయన వెంట ఎస్ ఇ విజేందర్ రెడ్డి, డి ఇ ఆపరేషన్ విజయ్, డి ఇ కన్స్ట్రక్షన్ సునీత , హార్టీ, ఏడిఇ ఆపరేషన్ కవిత, ఐలయ్య, ఏఇ ఆపరేషన్ సురేష్, ఏఇ కన్స్ట్రక్షన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందిని వేటాడిన వ్యక్తి పై కేసు నమోదు

**కొత్తగూడ ఆగస్టు 14ప్రభాతవార్త**

అడవి పందిని వేటాడి మాంసాన్ని అమ్ముతున్న ఊటాయి గ్రామానికి చెందిన బాణోతు శ్రీకాంత్ అనే వ్యక్తిని అటవీ శాఖాధికారులు అదుపులోకి తీసుకుని, అతనిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వజహత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడవి పంది మాంసాన్ని విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు రేంజ్ ఫారెస్ట్ అధికారులు మండల కేంద్రంలో మాంసాన్ని అమ్ముతున్న బానోత్ శ్రీకాంత్ ను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఈ వ్యక్తిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి మహబూబాబాద్ జిల్లా కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎఫ్ ఎస్ ఓ మోహన్, ఎఫ్ బీ ఓ సతీష్ , బేస్ క్యాప్ సిబ్బంది వున్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**పరకాల ఆగస్ట్ 14 (ప్రభాత వార్త)**



మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని,మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ 20 లక్షలతో చేపట్టిన మహిళా కమ్యూనిటీ హాల్ ను రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.గతంలో మహిళలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.32 కోట్ల రూపాయలతో మహిళా భాగస్వామ్యంతో మహిళా డైరీ ఏర్పాటు చేయబోతున్నామని, మహిళలు తన సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 14**

రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామం. గాధే ఆంజనేయులు, కాంతయ్య, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: అడ్డపు, ఒక్కహోమా: బిర్యానీ మాస్టర్, గత రెండు సంవత్సరాలుగా జమ్మికుంటలో నివసిస్తున్నారని గాదె జ్యోతి పేర్కొంది. బోనాలు పండుగ సందర్భంగా, వారు 13.08.2025న పెర్కవేడు గ్రామానికి వచ్చారు. అదే రోజు, సాయంత్రం 4:30 గంటలకు, ఆమె భర్త పల్సర్ బైక్ పై రాయపర్తికి ఫ్యాన్ రిపేర్ చేయించుకోవడానికి వెళ్ళాడు మరియు తరువాత రాత్రి 8:00 గంటలకు, అతను ఆమెకు ఫోన్ చేసి తన సోదరుడు సంతోష్ ఇంట్లో ఉన్నానని చెప్పాడు. అయితే, 14.08.2025 తెల్లవారుజామున 02:20 గంటలకు, రాయపర్తి పోలీసుల నుండి ఆమెకు ఫోన్ కాల్ వచ్చింది, ఆమె భర్త మురిపిరాల ఎక్స్ రోడ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రమాదంలో తల మరియు కడుపుపై తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించాడు.

## సీపీఐ నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

**పరకాల ఆగస్ట్ 14 (ప్రభాత వార్త)**

ఈ నెల 20 నుండి 22 వరకు గాజులరామారంలో సిపిఐ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ కార్యవర్గ సభ్యుడు జక్కు రాజ్ గౌడ్ అన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు హైదరాబాద్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మండల గ్రామాల సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు జక నకిరేత ఒదెలు, మండల కార్యదర్శి ఇల్లందుల రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు లంక దసరా అశోక్, రైతు నిరంజన్, కుమ్మరి సదనందం తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**ప్రభాతవార్త సుబేదారి:**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలను అందించాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వైద్య సదుపాయాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వివిధ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ సత్యశారద

**వరంగల్ బ్యూరో,14 ఆగస్టు , ప్రభాత వార్త**



స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ లో నిర్వహించనున్న అధికారిక కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిసిపి లు అంకిత్ కుమార్, షేక్ సలిమా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మైదాన సదుపాయాలు, వేదిక ఏర్పాటు, గ్యాలరీలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రతి అంశాన్ని శ్రద్ధగా సమీక్షి ంచి, సమర్థవంతమైన నిర్వహణకు పలు సూచనలు చేశారు.స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరికి గర్వకారణమైన రోజని, ఈ వేడుకలు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొననున్న విద్యార్థులకు తాగునీరు, వైద్య సహాయం, వంటి మోలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యఅతిథుల కోసం ప్రత్యేక కూర్చోవడం, శబ్ద వ్యవస్థ, జాతీయ జెండా ఆవిష్కరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షి ంచారు.వేదిక సమీపంలోని ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించిన కలెక్టర్ స్థానిక పోలీసు మరియు ట్రాఫిక్ అధికారులతో చర్చించి తగిన మార్గదర్శకాలను జారీ చేశారు.ఈ పరిశీలనలో , ఏసీపీ శుభం, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రేడిసి, మున్సిపల్ పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు

# సిద్ధమవుతున్న కాకతీయ యూనివర్సిటీ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు సిద్ధం అవుతున్న కాకతీయ యూనివర్సిటీ”.... ఈసందర్భంగా విశ్వవిద్యాలయ ఉద్యోగుల క్రీడలు పూర్తీ చేసుకొని, విజేతలు బహుమతులు అందుకోవటానికి సిద్దంగా ఉన్నారు. అదే విధంగా ముఖ్య అతిథి, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి విచ్చేసి జాతీయజెండాను ఎగురవేస్తారని, నేషనల్ కాడేట్ కార్ప్సు కాడేట్‌లు మార్చ్ ఫాస్ట్ చేపట్టనున్నారని రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు.



# స్వాతంత్ర్య స్ఫూర్తిని సామాజిక అభివృద్ధికి ఉపయోగించాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్**

**కేంద్ర సమాచార శాఖ తెలుగు స్వాత్రంత్య పోరాట యోధుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన డీఐఈఓ**

**యువత బాధ్యతాయుత ప్రవర్తనే అభివృద్ధికి దోహదపడుతుందని సూచన**

**రెండు రోజుల పాటు నగరంలో కొనసాగనున్న ప్రదర్శన**

**వరంగల్ బ్యూరో, ఆగస్టు 14, ప్రభాతవార్త**

భారతదేశానికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల స్ఫూర్తిని నేటి యువత గ్రహించాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ వరంగల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎస్‌వీఎన్ రోడ్‌లోని



ఏవీవీ కాలేజీలో ఏర్పాటు చేసిన !!తెలుగు స్వాత్రంత్య పోరాట యోధుల ఫోటో ఎగ్జిబిషన్!!కు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులైన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి సూరునేని శ్రీధర్ పొందుపర్చిన అరుదైన చిత్రాలు, వివరాలను ఈ సందర్భంగా వివరించారు. తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల గురించి నేటి యువత, ప్రజానికానికి సమగ్ర వివరాలు తెలిసి ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆగస్టు 14, 15 తేదీలలో కొనసాగే ఈ ప్రదర్శనను వీక్షి ంచాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాట యోధులు చేసిన త్యాగ ఫలితంగా భారతదేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తనతో వ్యక్తిగత, సామాజిక అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. తెలుగు పోరాట యోధుల చిత్ర ప్రదర్శన ఏర్పాటు అభినందనీయమని నిర్వాహకులను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అభినందించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతూ, యువత తమకు ఇష్టమైన అంశాలలో చూపిన ఉత్సాహం కంటే జీవితాన్ని గొప్పగా మలచుకునేందుకు దోహదపడే ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవీవీ విద్యాసంస్థల లైఫ్‌టైం మెంబర్ చందా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు అయిన తమ తాత చందా కాంతయ్య త్యాగాన్ని ఈ ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా గుర్తు చేసుకున్నామని పేర్కొన్నారు. త్యాగధనుల గురించి తెలియచేసే వేదికగా ఏవీవీ కళాశాలను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏవీవీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత చెంతకు ఫోటో ఎగ్జిబిషన్ రూపంలో వచ్చిన అరుదైన సమాచారాన్ని తమ జ్ఞాన సంపద పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగశీలతకు ఫోటో ఎగ్జిబిషన్ అద్దంపట్టిందని తెలిపారు. ఫోటో ఎగ్జిబిషన్ పురస్కరించి స్కూల్, కాలేజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ప్రసంగం పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అతిథులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి కె. శ్రీనివాస్ రావు, కళాశాలల సిబ్బంది, పెద్ద




# త్రివర్ణ రంగులతో తినుబండారాల తయారీ భేష్

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**బల్దియాలో హర్ గర్ తిరంగా హర్ గర్ స్వచ్ఛత కార్యక్రమం**

**డీఆర్‌సిసి ఆపరేటర్స్‌ను అభినందించిన మేయర్**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



త్రివర్ణ రంగుల తో తినుబండారాల తయారీ భేష్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. హర్ గర్ తిరంగా హర్ గర్ స్వచ్ఛత కార్యక్రమం లో భాగం గా జీ డబ్ల్యూ ఎం సి, ఐటీసీ వావ్ !! ఈ శ్రీ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మేయర్ పాల్గొని డి ఆర్ సి సి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భం గా పొడి వనరుల సేకరణ కేంద్రం (డి ఆర్ సి సి) ఆపరేటర్స్ త్రివర్ణ రంగుల తో తినుబండారాలను తయారు చేయడం దేశ భక్తి భావాన్ని పెంపొందిస్తుందన్న మేయర్ శుక్రవారం (ఆగస్టు 15) సందర్భం గా కార్పొరేషన్ ఆవరణ లో స్టాల్ ను ఏర్పాటు చేసి ప్రదర్శించేల చూడాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, ఏం ఐ ఎస్ కో ఆర్డినేటర్ గౌతమి,వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ పవన్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా పన్నులు వసూలు చేయాలి

**జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటే చర్యలు తప్పవు**

**పన్నుల వసూళ్ల తీరుపై రెవెన్యూ అధికారులతో సమీక్ష**

**వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త**

నిరక్ష్యాన్ని వీడి అంకితభావంతో పన్ను వసూలు చేయాలని జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. బుధవారం బల్దియ ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో జరిగిన సమావేశంలో పన్ను వసుల ప్రగతిపై రెవిన్యూ అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ లు, బిల్లు కలెక్టర్లు ప్రతిరోజు తమకు నిర్దేశించిన వసూళ్ల లక్ష్యాన్ని కచ్చితంగా సాధించాలని, పన్ను వసూళ్లలో వెనుకంజలో ఉన్న సిబ్బంది ఆగస్టు 31 లోగా పన్ను వసూళ్లలో పురోభివృద్ధి కనిపించాలని లేనిచో చర్యలు తప్పవని, సుదీర్ఘ కాలకంగా పనులు చెల్లించకుండా పెండింగ్ లో ఉన్న వారికి నోటీసులు జారీ చేసి వసూలు జరిగేలా చూడాలని, లేనిచో సంబంధిత యాజమాన్యానికి చెందిన నల్లాలు తీసివేయడం, డి ఆర్ ఎఫ్ సిబ్బంది సహకారంతో ఆస్తులను జప్తు చేయాలని అన్నారు. వర్క్ ఇన్స్పెక్టర్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది డిప్యూటీ కమిషనర్ వార్డు ఆఫీసర్, ఆర్ ఐ, ఆర్ ఓ లు బృందాలుగా ఏర్పడి సమన్వయంతో చాలా సం.ల నుండి చెల్లించకుండా ఉన్న బడా బకాయి దారుల నుండి పన్నులు వసూలు చేయాలని, పన్నుల సేకరణతో పాటు సమాంతరంగా నల్లా పన్నులు వసూలు చేయాలని, ఈ మాసాంతం లోగా నల్లా పన్ను వసూలు 20!!, ఆస్తి పన్ను వసూలు 30!! కు చేరుకోవాలని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**రఘునాథపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాతావరణశాఖ జారీచేసిన భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం రఘునాథపల్లి మండలంలోని బాణాజి పేట, రఘునాథపల్లిలలో పర్యటించారు. ఈసందర్భంగా వరదతో పొంగి పొర్లుతున్న వాగులు, వంకలను పరిశీలిస్తూ తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిథిల భవనాల్లో, మట్టి ఇండ్లలో, రేకులషెడ్‌లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు



తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పరయటిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, ప్రాణ ఆస్తినష్టం జరగనీయవద్దన్నారు. దోమలు ప్రబలే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులు సోకకుండా, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి జ్వరాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో మాట్లాడారు. వర్షాలకు తడిసిన కరెంట్ స్తంభాలు తాకరాదని, వాగులు దాటరాదని, కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7ఏర్పాటు చేయడం జరిగిందని, విపత్కర పరిస్థితులల్లో కంట్రోల్ రూమ్ నెంబర్‌కు 9052308621 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఫణికిషోర్, ఆర్ఐ శరత్‌చంద్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

జనగామ వార్త

## కలెక్టర్‌ను కలిసిన శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 7వ తేదీన హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందించే శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును జనగామ వీవర్స్ కాలనీకి చెందిన న్యాలపల్లి విజయప్రకాష్ గెలుచుకున్నారు. ఈసందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను కలిసారు. ఈసందర్భంగా కలెక్టర్ విజయప్రకాష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీమతి చౌడేశ్వరి, వీవర్స్ కాలనీకి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, రచ్చ కృష్ణమూర్తి, వంగ యుగంధర్, బొంతపల్లి చిన్న, కాముని సమ్మయ్య పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంట పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంట పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. జనగామ పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలో రూ.1.50కోట్లతో చేపట్టిన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను గురువారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి వాకింగ్ ట్రాక్, లైట్స్, చిల్డ్రన్ పార్క్ లను పరిశీలించారు. ముందుగా చెత్త చెదారం తొలగించాలని, ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పనులు వేగవంతంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అందమైన పూల మొక్కలు నాటించాలని, చూపరులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు

**బచ్చన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని మాదిగల ఆరాధ్యదైవం మాతమ్మ తల్లి, పోచమ్మ తల్లి బోనాలను శివసత్తుల పూనకాలతో పోతురాజుల ఆటల కోలాహంతో గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అందరిని చల్లగా చూడాలని, వర్షాలు బాగా కురిసి పాడిపంటలు చల్లగా ఉండాలని, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, పైసా బిక్షపతి, గంధమల్ల జంపయ్య, కర్రె శ్రవణ్‌కుమార్, రాగెట్టి అబ్బసాయిలు, భావండ్లపల్లి యాదగిరి, అలవాల నర్సింగరావు, అల్వాలరాజు, అల్వాల నవీన్, దయాకర్, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీ

**నర్మెట, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

బిజెపి నర్మెట మండలశాఖ అధ్యక్షుడు ధరావత్‌రాజ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకుపోయే లక్ష్యంతోనే హర్‌ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా గురువారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి హాజరై మాట్లాడారు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి జాతీయ భావన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. దేశ భద్రత కోసం నిరంతరం పరితపించే ప్రధాని మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆపరేషన్ సింధూర్లో భారత సాధించిన విజయం బావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో చెవుల రాజు, కొర్ర నరేష్, అవినాష్, పులి, కపిల్, పాతూరు నారాయణరెడ్డి, వెంకటేష్, హరిబాబు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై జాతీయజెండా గర్వంగా ఎగరేద్దాం

**బచ్చన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :**



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశిస్తూ దేశ ప్రజలకు ముందుగా స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మనకు స్వాతంత్రం వచ్చి 78సంవత్సరాలుగా అందరం సామూహికంగా వేడుకలను బడిలో లేదా ప్రభుత్వ సంస్థలలో జరుపుకున్నాము కాని మనదేశ ప్రధాని నరేంద్రమోడీ 2022సంవత్సరం నుండి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసే విధంగా, ప్రతిపౌరుడికి మరింత బాధ్యతను అలాగే మన జాతి ఐక్యతను చాటేవిధంగా ఈ హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం చాలా హర్షణీయం అని పేర్కొన్నారు. అలాగే మనదేశంలో ఉన్న ప్రతీ ఒక్కరూ తన మతాన్ని, కులాన్నీ మరిచి స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్, మండల యువమోర్చ ఉపాధ్యక్షులు గణేష్, మండల నాయకులు శ్రీకాంత్, రాంబాబు, చంద్రం, కేనయ్య, భాస్కర్, రాజు, కరుణాకర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

**- స్పెషల్ అధికారి కొమురయ్య**

**బచ్చన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని రెవిన్యూ గ్రామాల పరిధిలోగల రైతుల భూభారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని భూభారతి ప్రత్యేక అధికారి కొమురయ్య రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శనివారం రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన వారు మాట్లాడుతూ మండలపార్టీ గ్రామాలరైతుల దరఖాస్తులను పరిశీలన పూర్తిచేయాలని, దరఖాసుదారుల ఫిర్యాదు మేరకు నోటీసులు ఇవ్వాలని, మోకాపై ఉండి పట్టాకాని రైతులభూముల విషయంలో అక్రమ పట్టాదారులు ఎవరు ఉన్నా నోటీసులు అందజేసి న్యాయపరంగా పట్టాలు అందజేయాలని సూచించారు. ఇంకుడు గుంతల ప్రక్రియను అధికార సిబ్బంది వీఆర్ఏ సిబ్బందిచే పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రామానుజాచారి, డిటి శంకర్, ఎమ్ఆర్ఐ వంశీకృష్ణ, ఏఆర్ఏ మునివర్, జూనియర్ అసిస్టెంట్ యాకయ్య, ఏఎస్ నాగరాజు, రెవిన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :**



ఆగస్టు 15వ తేదీ(శుక్రవారం)న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జనగామ పట్టణంలోని ధర్మకంచ మినిస్టేడియంలో చేపడుతున్న ఏర్పాట్లను డి.సి.పి.రాజమహేంద్రనాయక్ తో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగాస్టేజి, గ్యాలరీ ఏర్పాట్లు, జాతీయపతాకం ఆవిష్కరణ, పరేడ్, ప్రశంస పత్రాల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, స్టాల్స్ ఏర్పాట్లు వంటివి సందర్శించి పరిశీలించారు. అనంతరంఆద్యంతం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపిరామ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో తీజ్ పండుగ

**రఘునాథపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త:**



రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయి తండాలో పశుసంపద, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని తండావాసులు ఘనంగా తీజ్‌పండుగ జరుపుకున్నారు. గురువారం డప్పు చప్పుళ్లతో గిరిజన మహిళలు సాంప్రదాయ పద్ధతిలో నవధాన్యాలు నెత్తిన పెట్టుకొని తండా సమీపంలోని పచ్చిక బీడులోకి వెళ్లారు. అక్కడ సీత్లా మాతను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి నైవేద్యం సమర్పించారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, సీతామాతను మొక్కుకున్నారు. ఈ సందర్భంగా యువతీ యువకులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ శ్రీను నాయక్, గీత, స్వాతి, సుష్మిత, అనుష, సంజన, రజిత, అక్షయ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

నిరుపేదల పక్షాన పాలన కొనసాగించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మాజీ ఎంపిపి చీకటి స్వరూప ఒదయ్య అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ముగ్దుంపురం11వ, వార్డు నర్సంపేట మున్సిపాలిటీలో 70 మంది రేషన్ కార్డుదారులకు తెల్ల రేషన్ కార్డులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చీకటి సరూప ఒదయ్య గౌడ్ మాట్లాడుతూ గత10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను మభ్య పెట్టడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు నిల్వ బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, కెసిఆర్ వచ్చిన తర్వాత లక్షల కోలది అప్పులు చేసి, కనీసం గవర్నమెంట్ ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చినాడు. మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల గవర్నమెంట్ ఉద్యోగస్తులకు జీతాలు సక్రమంగా ఇస్తూ, కెసిఆర్ చేసిన అప్పులు తీర్చుకుంటూ, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా ఆరు గ్యారెంటీలను



ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారంగా మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు ఉచిత కరెంటు తో పాటు, వరి ధాన్యానికి కింటాలుకు 500 బోనస్, ధరణి పేరుతో దోపిడీకి పాల్పడి, పేద రైతుల, ప్రజల భూములు లాక్కున్న సందర్భాన్ని గుర్తు చేసి, ధరణిని రద్దుచేసి భూమాత పేరుతో రైతులకు పట్టాలు ఇవ్వడం కూడా జరుగుతుందని, నిరుద్యోగ విద్యార్థి, విద్యార్థులకు వచ్చిన రెండు సంవత్సరాలలోనే ఉద్యోగ అవకాశాలు ఎన్నో కల్పించడం కూడా జరిగిందని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువకిరణాల పేరుతో కుటీర పరిశ్రమల కింద ఐదు లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ఇండ్లకు ఉచితంగా 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్తు, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ, ఇంటి నిర్మాణానికి ఓసి, బీసీ, మైనార్టీలకు 5 లక్షల రూపాయలు, ఎస్సీ ఎస్టీలకు 6 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ఇప్పుడు పేద నిరుపేద కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లేని వారికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు తెలంగాణను పరిపాలించి, అప్పుల కుప్పలుగా చేసి, రాష్ట్రాన్ని దోచుకుని తినడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెనుకబడి ఉన్న కారణంగా, మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ

నల్లబెల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామంలో బొడిగె సౌజన్య సుమన్ గౌడ్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా ఇంటి నిర్మాణం కోసం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. అనంతరం మంజూరు పత్రాన్ని లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బాలు నాయక్, గ్రామం మాజీ ఉపసర్పంచ్ వద్దూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిమి రాకేష్, కావాటి గణేష్, కృష్ణంరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన కళాశాలల యాజమాన్యం

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును పట్టణంలోని వివిధ కళాశాలల యజమాన్యం నిర్వాహకులు కలిసి వినతిపత్రాన్ని అందించారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రీంబర్స్మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుక రావాలని వారిని కోరిన టీపీడీఎంఏ ప్రతినిధులబృందం, అసెంబ్లీ సాక్షి గా రాష్ట్ర ముఖ్యమంత్రి పెండింగ్ బకాయిలు. ఏప్రిల్ నుండి ఇస్తామని మాట ఇచ్చిన నేటికి. 5నెలలు గడిచిపోయిన.కనీసం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని హరీష్ రావుకి విన్నవించారు.ప్రభుత్వ పెద్దలను కలిసే అవకాశం కూడా ఇవ్వడం లేదు అని వారికి విజ్ఞప్తి చేశారు. కావున ప్రభుత్వానికి మా సమస్య తెలుప వలసినదిగా వారికి వివరించారు. హరీష్‌రావును కలిసిన వారిలో సిద్ధార్థ కళాశాల బృందం నల్ల సుధాకర్ రెడ్డి.పరమేశ్వర్. వీరమల్ల మాధవ రెడ్డి, మాతంగిఅనిల్, ఆచార్య కళాశాల యాజమాన్యం జీజుల సాగర్, బాలాజీ కళాశాల తాడిగోపుల ప్రవీణ్, కళాశాల యాజమాన్యం తిరుపతి, యాకుబ్, భద్రకాళి కళాశాల నుండి మనోహర్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కూలీలకు ఆరోగ్య సూచనలు

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



వ్యవసాయ కూలీలు నాట్లు వేస్తున్న క్రమంలో డా.శ్రావణ్ వారికి ఆరోగ్య సూచనలపై గురువారం అవగాహన కల్పించారు. పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో వరి నాట్లు వేస్తున్న కూలీలను ఆయన పలకరించారు. ఆరోగ్య సూచనలు పాటించాలని ఇంటివద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలం అయినందున పలు ఆరోగ్య నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వి సరోజన, ఏఎంఎం కవిత, ఆశా వర్కర్ రమ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌స్టార్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్‌రావు

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల నూతనంగా నిర్మించిన గ్రీన్ స్టార్ హాస్పిటల్‌ను రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్పర్సన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సతీష్ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, ఓడీసీఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బీఆర్‌టియుజిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్‌లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



నర్సంపేట లోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తనిఖీలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఎరువులను ఎంఆర్పి ధరలకే అమ్మలని, రైతులకు బిల్లు పూర్తి వివరాలతో ఇవ్వాలని రైతులు నేనో యూరియాను తప్పక వాడాలని తెలిపారు. అవసరం ఉంటేనే పురుగు మందులు వాడాలని తెలిపారు ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, వినయ్కర్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నర్సంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త



పట్టణం లోని సామాజిక సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ అనారోగ్యానికి గురై ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స తీసుకోగా ఎక్కువ మొత్తం లో ఖర్చులు కాగా ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి రూ. 21,000 మంజూరు కాగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం 21వ వార్డ్ ఇంచార్జి, మాజీ వార్డ్ మెంబెర్ కొయ్యడి సంపత్, మాజీ వార్డ్ మెంబెర్ గాజుల రమేష్ లు అట్టి 21 వేల రూపాయల చెక్కును బెజ్జంకి ప్రభాకర్ కు అందజేశారు.నిరుపేద కుటుంబాలకు చేయూతగా ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉందని బెజ్జంకి ప్రభాకర్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో వార్డ్ ప్రతినిధి గిరగాని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

చెన్నారావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త

నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బత్తిని వీరన్న స్వరూప దంపతుల కుమారుడు శ్రీకాంత్ వివాహం స్పందనతో బుధవారం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే వారిని ఆశీర్వదించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపిపి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూపాలపల్లి పట్టణ భద్రతకు మరింత బలోపేతం

**ఎస్పీ కార్యాలయంలో 160 సిసి కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం**

భూపాలపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక సీసీ కెమెరా వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,ఎస్పీ కిరణ్ కరే తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. మొత్తం 160 సీసీ కెమెరాలు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కార్యాలయాలు, మార్కెట్ యార్డులు, పాఠశాలలు, కాలనీలు వంటి ప్రదేశాలలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కెమెరాల ద్వారా నేర నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ, ప్రజల భద్రత మరింత మెరుగుపడనుందనీ, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు అత్యంత ముఖ్యమైన సాధనం అని నేరస్థులు ఎక్కడా దాగలేరనీ ఈ సాంకేతిక పద్ధతి ద్వారా నేర నియంత్రణలో పోలీసులు మరింత సమర్థవంతంగా పని చేస్తారు అని అన్నారు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరే, సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మోడీ చేసిన ఓటు చోరీ రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే

**బీజేపీని గద్దె దించేంత వరకూ కాంగ్రెస్ పోరాటం ఆగదు**

భూపాలపల్లి,ఆగస్టు 14, ప్రభాతవార్త



లోకసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు.మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచు కోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి హెచ్ సి, ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

భూపాలపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త



భూపాలపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలను మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ తనిఖీలో భాగంగా ఆశ్రమ పాఠశాలలో వంటలను పరిశీలించి రోజువారీగా తాజా కూరగాయలను సామాగ్రిని పరిశీలించి వంట చేయాలని బాధ్యతగా వ్యవహరించాలని శుభ్రత పాటించాలని సంబంధితులకు వంట మనుషులకు సూచించడం జరిగినది. అంతేకాకుండా ఒక ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా భోజనాన్ని రుచి చూసి పిల్లలకు అందించాలని కూడా తెలపడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రం రోగుల రిజిస్టర్ను పరిశీలించి వివరాలను సంబంధిత డాక్టర్లు తెలుసుకోవడం జరిగింది. హాస్పిటల్లో పరిశుభ్రతను పాటించాలని మందుల కొరత లేకుండా చూడాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపి హాస్పిటల్లో పరిసరాలను పరిశీలించడం జరిగింది. స్థానిక తహసీల్దార్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంబంధిత ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత డాక్టరు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామ సమీపంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి వైపు వెళ్తుండగా జాతీయ రహదారి మోరాంచపల్లి బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి జారిపడిన మహిళా వ్యక్తిని గమనించారు. ఆయన వెంటనే తమ వాహనాన్ని ఆపి బాధితుడి వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అక్కడికే అంబులెన్స్‌కు ఫోన్ చేసి అతడిని తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లను సంప్రదించి,అత్యవసర వైద్యం అందించాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “మనిషి ప్రాణం కంటే విలువైనది ఇంకేమీ లేదు. ఎవరైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు సహాయం చేయడం మన కర్తవ్యం“ అన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి జన్మదిన వేడుకలు

చిట్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త:



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గూట్ల తిరుపతి నీ ఘనంగా సన్మానించారు. నాయకులు, పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతి చిన్న పెన్సిల్‌పై గ్రాఫైట్ జాతీయ జెండా

**-రూపొందించిన చిత్రకళాకారుడు ఆడెపు రజనీకాంత్**

కాటారం, ఆగష్టు 14, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గల గిరిజన గురుకుల బాలుర కళాశాల సూక్ష్మ కళాకారుడు, ప్రభుత్వ చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్‌పై 4 మిల్లీమీటర్ల ఎత్తు 2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న భారత జాతీయ జెండాను సుమారు గంట పాటు శ్రమించి తయారు చేశారు. అదేవిధంగా చాక్ పీస్‌పై కూడా 7 మిల్లీమీటర్ల ఎత్తు 5 వెడల్పు ఉన్నటువంటి భారతీయ జాతీయ జెండాను సుమారు గంట పది నిమిషాల పాటు చెక్కి త్రివర్ణ రంగులు అద్దారు. చాక్ పీసులపై హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను 6 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీమీటర్ల వెడల్పుతో సుమారు 45 నిమిషాల పాటు స్తంభించి గుండు పిన్ను సహాయంతో చెక్కి భారత ప్రజలకు తన సూక్ష్మకళ ద్వారా 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ ఇంతకుముందు చాక్ పీస్‌పై భారత జాతీయ గీతం జనగణమన 278 అక్షరాలను, జాతీయ గేయం వందేమాతరం 284 ఆంగ్ల అక్షరాలను చాక్ పీస్ మరియు బియ్యపు గింజలపై రాశారు. అదేవిధంగా 1.5 సెంటీమీటర్ ఎత్తు ఉన్న చాక్ పీస్‌లపై 78 భారత జాతీయ జెండాలను తయారు చేశాడు. అదేవిధంగా ఒకే చాక్ పీసు పై రెండు మిల్లీమీటర్ల ఎత్తులో 78 త్రివర్ణ పథకాలను చెక్కారు. ఇతని ప్రతిభ చూసి గుగుల్ వారు గూగుల్ వికీపీడియాలో రజనీకాంత్ పూర్తి సమాచారం పొందుపరిచారు. ఈ పెన్సిల్ గ్రాఫైట్ జాతీయ జెండాను ప్రపంచంలోని వివిధ బుక్ ఆఫ్ రికార్డులకు ప్రతిపాదనలు పంపినట్లు రజనీకాంత్ తెలిపారు.

## వర్షాల పట్ల జాగ్రత్త వహించాలి

భూపాలపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణం మరియు పరిసర మండల ప్రాంతాలలో గత రెండు రోజులుగా అధిక వర్షపాతం నమోదవుతున్నది. ఈ కారణంగా పిడుగులు పడే అవకాశం మరియు రహదారులపై వరద నీటి ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా ఈ క్రింది జాగ్రత్తలు పాటించవలసిందిగా భూపాలపల్లి పట్టణ సిఐ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. చెట్ల కింద, ఎలక్ట్రిక్ పోల్స్ లేదా విద్యుత్ తీగల సమీపంలో నిలబడవద్దు. అత్యవసర పనులు తప్ప రోడ్లపైకి రావద్దు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో ప్రయాణించవద్దు, ప్రత్యేకించి లోతైన కాలువలు, వంతెనలు, బండ్లు వద్ద జాగ్రత్తగా ఉండాలి. వాహనదారులు రహదారులు జారుడు మయం కావచ్చునని గుర్తుంచుకుని మితమైన వేగంతో ప్రయాణించాలి. ఏవైనా ప్రమాద సూచనలు గమనించిన వెంటనే పోలీసు స్టేషన్ 8712658142, 8712658110, 8712658120, 8712658121 నంబర్‌లకు సమాచారం అందించాలి.ప్రజల భద్రత మా ప్రాధాన్యం. సహకరించి, భద్రంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.

## ఇందిరమ్మ ఇళ్ల అంజూరి పత్రాలు అందజేత

చిట్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త:



మండలంలోని భూపాలపురం గ్రామంలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ తెలిపారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఏ కు రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు నీలం కుమారస్వామి, సీనియర్ నాయకులు గన్నారపూ సదయ్యా, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవిందుల భద్రయ్యా, నాయకులు బత్తిని సదయ్యా, గోవిందుల శంకరయ్యా, చల్ల కుమార్, అంబాల రవి, గూడ పు చిన్న, సంపల్లి రాజు, చెవుల రమేష్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలి

**జిల్లా వైద్య ఆరోగ్య**

**శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**



మహబూబాబాద్ అగ్రికల్చర్ , ఆగస్ట్ 14 ,ప్రభాత వార్త :

కుష్టు వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ చికిత్స అంధించి మహబూబాబాద్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న లేప్రసి నోడల్ సూపర్ వైజర్స్ కి కుష్టువ్యాధికి సంభధించిన రికార్డుల నిర్వహణ, రిపోర్టింగ్ పై ఏర్పాటు చేసిన సమావేశములో ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జాతీయ పరిశీలక బృందం జిల్లాను సందర్శించనున్నట్లు సింపుల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో వున్నటువంటి 7 రికార్డులను సక్రమముగా నిర్వహించాలని తెలిపారు.కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని పేర్కొంటూ, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసి ,ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, ఎల్లయ్య, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, నోడల్ సుపెర్వైసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికను అందించిన త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి

మహబూబాబాద్ టౌన్, ఆగస్ట్ 14 ,ప్రభాత వార్త :




త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణం లో జరుగు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను గురువారం మహబూబాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు "త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ వేల్పుల సత్య నగర్ కాలనీ లో ఆగస్టు 16 తేదీ నుండి 22 వరకు జరుగుతాయని .. చివరి రోజు నగర ఊరేగింపు .. వేడుకలకు ఉంటాయని .. కమిటీ కార్యనిర్వాహక వర్గం తెలిపారు , అనంతరం కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను సీఐ సిబ్బందికి కి అందించి ఆహ్వానం పలికారు వారి కోరికను మన్నించి సి ఐ తప్పక వస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు సభ్యులు కృష్ణవేణి తోలం వెంకటేశ్వర్లు , తోలం రజిత, రామకృష్ణ, నిరోషా, నయన్ దొర లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతోపాఠశాలలో దాశరధి అగ్నిధార కళావేదిక నిర్మాణం

చిన్న గూడూర్ ఆగస్టు14. ప్రభాత వార్త :

చిన్నగూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో1990!!1991 పదవ తరగతి విద్యార్థులు ఇదే బ్యాచ్ కి చెందిన ఎన్ఆర్ఐ పంజాల వీరన్న సహకారంతో పాఠశాలలో దాశరధి అగ్ని ధార కళావేదికను మండల విద్యాధికారి రవికుమార్ చేత ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మండల తహసిల్దార్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ కళావేదిక నిర్మాణం లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించాడు ఈ కార్యక్రమంలో కోట వెంకన్న జక్కి నాగేశ్వర్ దోసపాటి మల్లయ్య మీర్జా మున్వర్ బేక్ జంపాల యాకూబ్ గాడి పల్లి నరసయ్య కోణం శ్రీను వెంకటేశ్వర్లు బొల్లం రాము మొగల్ గాని రామన్న పూర్వ విద్యార్థులు దాసరి నరేందర్ గ్రామస్తులు పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు



## భూపాలపల్లి స్వతంత్ర వేడుకలకు ముఖ్య అతిధిగా బెల్లయ్య నాయక్ నియామకం

**హర్షంవ్యక్తం చేసిన టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్**

మహబూబాబాద్ టౌన్ ,ఆగస్ట్ 14 ,ప్రభాత వార్త :

ఆగస్టు15 2025 రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే 79 వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ , తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ,రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని .కాంగ్రెస్ పార్టీ లో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడే నాయకులను, కార్యకర్తలను గుర్తించి సరియైన సమయంలో సరియైన గౌరవం ఇస్తుందని అందుకు బెల్లయ్య నాయక్ నియామకమే నిదర్శనం అన్నారు. అలాగే బెల్లయ్యనాయక్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి చారు టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ మహబూబాబాద్ పట్టణ ఓ బి సి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్ మహబూబాబాద్ జిల్లా మోగు దెబ్బ అధ్యక్షులు ముంజల రాజేందర్ గౌడ్, మహబూబాబాద్ మండల రైతు సంఘం నాయకులు కొత్త యుగంధర్ రెడ్డి ,టీపీసీసీ ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అల్లి దుర్గేష్ , మైనార్టీ నాయకులు ఎస్.కె పూర్ తదితరులు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు

## భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తహశీల్దార్ నాగరాజు**

బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 14.



బయ్యారం మండలంలో వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున భారీ వర్షానికి ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు ఏర్పాటు చేయాలని,ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశుసంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలని మండల తహశీల్దారు నాగరాజు గురువారం తెలిపారు. బయ్యారం పెద్ద చెరువు మత్తడి ప్రదేశాన్ని పరిశీలించారు.నామాలపాడు వద్ద లోలెవెల్ బ్రిడ్జిని పరిశీలించారు.ప్రజలకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 14.



బయ్యారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని మండల కేంద్రంలోని రామాలయం సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడం, చైతన్య పరచడం కోసం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటిపై జెండా ఎగరవేయాలని,ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయేలా హర్ ఘర్ తిరంగ్ ఉండాలన్నారు.ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాలతోని భారతదేశాన్ని కాపాడడంలో ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,వన్నం రామారావు,దాసరి క్రాంతి,బీజ్జా కనకయ్య, అడుపు జైప్రసాద్ కురియాల చంద్రయ్య,నద్దునూరి మంగమ్మ,రామ్ నివాస్, దేరంగుల రాంబాబు, చాట్ల లక్ష్మీ మ్రపతి, బానోత్ శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్, లూనావత్ శ్రీనివాస్, రేఖ ఉప్పలయ్య,దారావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన హరిప్రియ**

బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 14



బయ్యారం మండలం జగ్గు తండా గ్రామపంచాయతీలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకీ మండల అధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో కొమ్మరాజుల నాగరాజు తన అనుచరులు, ఇతర పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో 65 కుటుంబాలతో చేరారు.పార్టీలో చేరిన వారికి ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో బకాయిలు ఉన్న ప్రతి రైతుకు ..2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చి 18 నెలలైనా దానిని పూర్తిగా అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం రెండు పంట సీజన్లలో రైతులకు ఎకరానికి ..7,500 పెట్టుబడి ఇస్తామని హామీ ఇచ్చారు,కానీ రైతులకు ఎకరానికి ..6,000 తగ్గించిన కానీ మొత్తాన్ని అందరి రైతులకు ఇవ్వడంలో విఫలమయ్యారు.వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 సహాయం యొక్క భవితవ్యం ఏమిటో తెలియదు,మహిళలకు నెలకు ..2,500 సహాయం,పేద కుటుంబాలలోని ఆడపిల్లల పెళ్ళికి ఒక్కొక్కరికి 10 గ్రాముల బంగారం,కళ్యాణ లక్ష్మి మ్రి,షాదీ ముబారక్ కింద వారి వివాహానికి ..1 లక్ష ఆర్థిక సహాయం,సామాజిక భద్రతా పెన్షన్ను నెలకు ..2,000 నుండి ..4,000 కు పెంచడం వంటివి వదిలేశారు.వరికి బోనస్ కూడా చాలా మంది రైతులకు ఇవ్వలేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు కుల సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలను మోసం చేశారని హరిప్రియ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, ఏనుగులు ఐలయ్య,బానోత్ శ్రీను,బానోతు లక్ష్మణ్ నాయక్,నీలారపు సంపత్, గుగులోత్ రామకోటి,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను, ఇస్లావత్ వీరన్న,అజ్మీరా సునీల్,కొండల్,శోభన్, బండమీది సంపత్,రేఖ యాకన్న,కీర్తి ఉదయ్,సందీప్,లెనిన్, వీరబాబు, ఎల్లయ్య, అర్జున్, మహేష్,సందీప్,అనిల్ రాజేష్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుందర ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 14 ప్రభాతవార్త**

సుందర ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం సుందర ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సు కు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షి ంచే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 21న మండలానికి సీఎం రాక..?

### ఎమ్మెల్యే జారే

### ఇందిరమ్మ ఇండ్లు సీఎం చేతులు మీదుగా ప్రారంభం

### సీఎం బహిరంగ సభ వేదిక స్థలమును గుర్తింపు





**చంద్రుగొండ, ప్రభాతవార్త**

ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నట్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు సీఎం రాక కోసం అధికారులు ఉరుకులు పరుగులు పెడుతూ బుధవారం ఉదయాన్నే మండలానికి జిల్లా కలెక్టర్ పర్యటించి బెండల పాడు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించినారు....మధ్యాహ్నం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా ఎస్పీ రోహిత్ రాజా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు మరియు మండల అధికార పార్టీ నాయకులు, అధికారులు బెండలపాడు గ్రామాలోఉన్న ఇందిరమ్మ ఇండ్లను పురోగతిని పరిశీలించి పూర్తయిన ఇండ్లను సీఎం చేతుల మీదుగా ప్రారంభించే అందుకు ఆ ఇండ్లను ఎంపిక చేసి పరిశీలించినారు అనంతరం సీఎం బహిరంగ సభ వేదిక ను బెండలపాడు గ్రామ శివారు బ్యాంబో వద్ద స్థలం పరిశీలించగా చుట్టూ ఫారెస్ట్ కావడంతో లాండ్ ఆర్డర్ కు ఇబ్బంది. అనుకూలంగా లేనందున మండల హెడ్ క్వార్టర్ లో మార్కెట్ యాడ్ గోడౌను పరిశీలించిగా అక్కడ కూడా అనుకూలంగా లేనందు జాతీయ రహదారి వెంట దామరచర్ల గ్రామ శివారు ఓ రైతు స్థలమును పరిశీలించి ఈ స్థలం అన్ని రకాల అనుకూలం గా ఉన్నందున ఈ స్థలం సీఎం బహిరంగ సభ వేదిక కు అన్ని రకాల బాగుంటుంది అంటూ అధికారులు నాయకులు చర్చించుకుని ఆ స్థలమును ఎంపిక చేసి రేపటి నుండి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినారు హెలికాప్టర్ దిగేందుకు స్థలమును త్వరలోనే పరిశీలిస్తామన్నారు వీలైనంతవరకు బెండలపాడు గ్రామం లోని ఎంపిక చేయడం వలన సీఎం ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి సభా వేదిక వద్దకు రావడానికి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అనుకూలంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు లాండ్ ఆర్డర్ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు సీఎం ప్రోగ్రాం అఫీషియల్ గా మాకు వస్తే బెండలపాడు గ్రామాన్ని అంతా మా ఆధీనంలో ఉంచుకొని మూడంచెల గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామాన్ని ఎంపిక చేసి. 312 ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు చేయగా అందులో 310 ఇండ్లు పనులు ప్రారంభించగా ఇప్పటికే 50 ఇండ్లు స్లాబులేసి దాదాపు పనులన్నీ పూర్తి చేయడంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో బెండలపాడు నిలిచింది అన్నారు దీంతో ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన చేతుల మీదుగా ఇందిరమ్మఇండ్లను ప్రారంభించి నునట్లు తెలిపారుతెలంగాణలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి అశ్వరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చిన బెండలపాడు ఇందిరమ్మ లబ్ధిదారులు అందరికీ రుణపడి ఉంటా అన్నారు

# తొర్రూరు వార్త

## విద్యుత్ సమస్య ఉంటే తెలియచేయండి : ఏ ఈ

**నరసింహుల పేట,ఆగస్టు 14, ప్రభాతవార్త**



గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో విద్యుత్ వినియోగదారులు రైతులు విద్యుత్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని మండల విద్యుత్ శాఖ అధికారి పాండు నాయక్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం లేదా సమస్య ఉంటే తమకు తమ సిబ్బందికి సమాచారం అందించాలని ఎవరు కూడా సొంతంగా విద్యుత్ పనులు చేసుకోకూడదని వరుస వర్షాలతో మండలంలోని సిబ్బందిని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని ఆయన అన్నారు.

## బంజారలకు ముఖ్యమైన పండుగ తీజ్

**నెల్లికుదురు,ఆగస్టు 14,ప్రభాతవార్త**



బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పేది తీజ్ పండుగ అని మండలంలోని పలువురు గిరిజన యువతి, యువకులన్నారు.గురువారం మండలంలోని వస్రాం తండాలో తీజ్పండుగను నిర్వహించుకున్నట్లు గిరిజనవాసి గుగులోతు వెంకన్న నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... తీజ్ పండుగ అనగా గోదుమ మొలుకలు అని అర్ధమని,ఈ పండుగకు పెళ్ళికాని అమ్మాయిలు శ్రావణమాసములో భర్తి శ్రద్దలతో తొమ్మిది రోజులు అత్యంత వైభోవంగా నిర్వహించుకుంటామన్నారు.

## నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు లొంగుబాటు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:**

నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ పజ్రల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి 306 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 20, పీఎంలు 39, మిలీషియా సభ్యులు 110, ఆర్‌పీసీ మెంబర్లు 35, డీఏకేఎస్, కేఏఎంఎస్‌లు 47, సీఎన్‌ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. క్షీణ దశలో ఉన్న మావోయిస్టు పార్టీ భవిష్యత్తును చూసి కిందిస్థాయి క్యాడర్లు పై స్థాయి క్యాడర్ల ఆదేశాలను వ్యతిరేకించి రహస్య ఉద్యమ జీవితం నుంచి బయటకు వచ్చి తమ తమ గ్రామాలకు వెళ్లి కుటుంబాలతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారని, అందులో భాగంగానే ఈ ఏడాది ఇప్పటి వరకు 306 మంది సాయుధ దళ సభ్యులు కేవలం ఒక్క భద్రాద్రి జిల్లాలోనే జనజీవన స్రవంతిలో కలిసి తమ కుటుంబాలతో శాంతియుత జీవనం గడుపుతున్నారన్నారు.

# సరైన సమయంలో యూరియా అందించాలి

*గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త*

రైతులు సాగు చేసుకుంటున్న పంట పొలాలకు సరిపడా సరైన సమయంలో యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన బిజెపి ప్రతినిధుల బృందం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మండల పర్యటనకు విచ్చేసి మచ్చర్ల శివారులోని తన నివాసంలో ఉన్న హుసేన్‌నాయక్‌ను వీరు కలిసి వినతిపత్రం అందజేసారు. యూరియా అందుబాటులో లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొంటున్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాలో రైతుల వినియోగానికి సరిపడ యూరియా లేక గిరిజన, గిరిజనేతర రైతాంగం అవస్థలు పడుతున్నారని వివరించారు. జాతీయ ఎస్టీ కమీషన్ రైతుల పక్షాన నిలబడి సంబంధిత అధికారులతో చర్చించి రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో గుగులోతు రాంబాబు, రాసమల్ల వెంకటేశ్వర్లు, మాజీ ప్రజాప్రతినిధులు చెల్పూరి వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, దారావత్ శ్రీనివాస్‌లతో పాటు పడాల నాగరాజు, దేవేందర్, అనిల్ పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త*



మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పరామర్శించారు. మండలంలోని రాములతండాకు చెందిన కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ భర్త, జెడిఎ వీరునాయక్ అనారోగ్యంతో మృతి చెందగా రాధను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరునాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అదే విధంగా గూడూరులో మృతి చెందిన పేరాల వెంకన్న, గొల్లగూడెంలో మృతి చెందిన కోరె మల్లమ్మ, మండల కొమురమ్మల కుటుంబ సభ్యులను కూడా శంకర్‌నాయక్ పరామర్శించి మృతుల చిత్రపటాల వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

*గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త*



మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత సెంటర్‌లో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న శీలం ఉమేష్ తల్లి పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు గురువారం ఉమేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటం వద్ద వీరు నివాళులర్పించారు. తమవంతు సాయంగా ఉమేష్‌కు రూ.23700లు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్యీఓ రవికుమార్, ఐఎంఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, సిఓ సంపత్, సిఆర్‌పి ఎన్ రవికుమార్, ఉపాధ్యాయులు మల్లేష్, గోపినాథ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

*మోత్కూర్ ఆగస్టు 14 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వ కోరీలతో నిధులు రాక పల్లెల్లో పారిశుధ్యం పడకేసిందని బీసీ బిల్లుకు అడ్డంకులు తొలగించి వెంటనే స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కురు లొ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్ లేక పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారుల పాలన సాగుతుందని మూడు గ్రామాలకు ఒక అధికారి నియమించడంతో పర్యవేక్షణ ఇబ్బందిగా మారిందని ఆయన అన్నారు బీసీ బిల్లును వెంటనే ఆమోదించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దడిపెల్లి ప్రభాకర్ కొంపెల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో గ్రామాలు

*రామన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఉన్న గ్రామాల్లో ఇంచార్జి అధికారుల పాలనలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో సమస్యలు పేరకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బాక గ్రామంలో గురువారం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేకు ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని అన్నారు. దుబ్బాక గ్రామంలో రోడ్లు పెద్ద పెద్ద గుంతలు పడడంతో వర్షం నీరు చేరడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. సుందరయ్య కాలనీ లో డ్రైనేజీ లేకపోవడం వల్లన ఇండ్ల మధ్యనే డ్రైనేజీ నీళ్లు ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్ల ట్యాంక్ మెట్లు సరిగ్గా లేకపోవడంతో ట్యాంక్ ను గత మూడు సంవత్సరాలుగా శుభ్రం చేయకుండా అదే వాటర్ ను సప్లై చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాలు గ్రామాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. గ్రామంలో సర్వే అనంతరం గ్రామ సమస్యలను పరష్కరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానగొండ రాము మెట్టు శ్రవణ్, నాయకులు గుండాల నరేష్, లెనిన్ గుండాల ప్రసాద్, గుండాల అనిల్, కంబాలపల్లి మచ్చ గిరి, గట్టు మహేష్, గట్టు సుందర్, గట్టు జ్యోతిబసు, గుండాల నరేష్, పుట్టలఉదయ్, పైళ్ల చింటూ, టంటం శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

..భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ ఆగస్టు 14 ప్రభాతవార్త :*



ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ముఖ్యంగా భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి పై మండలంలోని టేకుల సోమవారం, అక్కంపల్లి, మాందాపురం, వలిగొండ పట్టణ కేంద్రంలో మూసి బ్రిడ్జి వద్దకు పడిన గుంతలను క్షేత్రస్థాయి పరిశీలనను ఆర్ అండ్ బి అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణ చర్యల్లో భాగంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను వెంటనే మరమ్మతులు చేసి ప్రమాదాలకు చోటు లేకుండా చూడాలని రోడ్డుపై పడిన గుంతల వల్ల వాహనదారులు అనేకు ఇబ్బందులు పడుతూ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటపెట్టేలే మరమ్మతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

*రామన్నపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాలను గురువారం స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ సర్కార్ బోనంతోవేపాకులు, పసుపు కుంకుమలతో అలంకరించి డప్పుల తో పట్టణ ప్రధాన కూడళ్లలో ఊరేగింపు నిర్వహిస్తూ ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలను ఆర్థికంగా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉంచాలని ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, ఆకవరపు మధుబాబు, బెక్కం నిఖిల్ స్వామి, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, సాల్వేరు రోజా లింగం, ఎండి రెహాన్, వనం చంద్రశేఖర్, లెంకల జ్యోతి ప్రవీణ్, మిర్యాల ప్రమీల మల్లేష్ ,గొలుసుల ప్రసాద్, లగోని యాదయ్య, ఎండి నాజర్,ఏటెలి సునీత శ్రీనివాస్ ,కొమ్ము సుస్మితా శేఖర్, బడుగు రఘు, గాదె నరేందర్, స్థానిక నేతలు గోదాసు సుగ్రీవులు, బందెల రాములు , గర్క సత్యనారాయణ, వీరమల్ల వెంకటయ్య, కందుల హనుమంతు,వనం బిక్షపతి, లవణం ఉపేందర్, గోదాసు శివ నారాయణ, శివరాత్రి రమేష్ ,దండుగుల సమ్మయ్య, బాలగోని మల్లయ్య బొడ్డు సాలయ్య, గంగాపురం వెంకటయ్య, మేడి శంకర్, పాండురంగ చారి, ఊట్కూరు శ్రీను, గోదాసు శీను, సైదాచారి ,పల్లపు సమ్మయ్య, లవణం సాయి, గుర్కు శివ, కొమ్ము అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త*



:మహిళలు అత్యవసర సమయంలో 100కు డయల్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలని మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం మహిళా ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. . అపరిచిత వ్యక్తుల నుంచి తినుబండారాలు స్వీకరించరాదని తెలిపారు. విద్యార్థినుల పట్ల ఆకతాయిలు చెడుగా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ అండాలు, ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి, కానిస్టేబుల్ హరీష్, ఉమెన్ కానిస్టేబుల్స్ తిరుపతమ్మ,, రజితలు పాల్గొన్నారు.

# మోత్కూరులో హర్ గర్ తిరంగా ర్యాలీ

*మోత్కూర్ ఆగస్టు 15 ప్రభాతవార్త*

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మోత్కూర్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించారు. యాత్ర పట్టణ కన్వీనర్ కొంత నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఆజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరవేయడం ప్రతి ఒక్కరికి గర్వకారణం అని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు ప్రతీక దేశభక్తి భావంతో ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య పట్టణ ప్రధాన కార్యదర్శిలు జిలకర దశరథ అన్నెపు సత్యనారాయణ పట్టణ ఉపాధ్యక్షులు మరాటి విజయలక్ష్మి ఎడ్ల రాము కార్యదర్శులు తీగలశ్రీధర్ గౌడ్ ముత్తినేని తిరుమలేష్ కోశాధికారి మధు సోమేశ్వరి కిసాన్ మోర్చా నాయకులు నల్ల మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న కొనతం సాంబ పోలకం శివ అన్నెపు యాదగిరి గంజి రాములు లేగ భాస్కర్ వారాల సందీప్ మహిళా మోర్చా నాయకులు కోనతం శశికళ ఆంబోజి నేహ దితరులు పాల్గొన్నారు

# నత్తనడకన నిర్మాణ పాఠశాల పనులు

**చెల్లింపుల్లో జాప్యమే కారణం?**

**పిఎంశ్రీ పాఠశాలలో వైనం!**

గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త

అదనపు తరగతి గదుల కొరకు చేపట్టిన భవన నిర్మాణాల పనులు నత్తనడకన కొనసాగుతున్న తీరు మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో నెలకొని ఉంది. అయితే పనుల్లో జరుగుతున్న జాప్యానికి ఇప్పటివరకు జరిగిన పనులకు చెల్లింపులు జరగకపోవడమే కారణమన్న మాట కూడా వినపడుతోంది. మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాల పిఎంశ్రీ ( పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం కింద గత విద్యా సంవత్సరం ఎంపికైంది. ఆ తర్వాత ఒకవైపు డిజిటల్ విద్యాబోధనల పరంగా కంప్యూటర్లు, ట్యాబ్‌ల పంపిణి వంటి ప్రక్రియలు కొనసాగుతుండగా విద్యార్థుల సంఖ్యకు, నిర్వహిస్తున్న తరగతుల సంఖ్యకు అనుగుణంగా అదనపు గదులు, ప్రయోగశాల నిర్మాణాల కొరకు ప్రత్యేక నిధులతో నూతన భవన నిర్మాణాలు కూడా చేపట్టారు. ప్రభుత్వ నిధులు రూ.54 లక్షల



అంచనావ్యయంతో చేపడుతున్న జి ప్లస్‌వన్ భవన నిర్మాణ పనులకు ఎప్రిల్ 22న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. పనుల భాధ్యత చేపట్టిన కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించి గ్రౌండ్ ఫ్లోర్ శ్లాబ్ లెవల్ వరకు పూర్తి చేసారు. అయితే బేస్‌మెంట్, లెంటల్ లెవల్ వరకు రావాల్సి న బిల్లులు చేతికందకపోవడంతో కాంట్రాక్టర్ పనుల వేగం తగ్గించినట్లు తెలిసింది. దీంతో కొన్ని రోజుల పాటు భవన నిర్మాణ పనులు గ్రౌండ్ ఫ్లోర్ శ్లాబ్ లెవల్‌లో నిలిచిపోయాయి. కాంట్రాక్టు అగ్రిమెంట్ ప్రకారం మరో నెల రోజుల్లో గ్రౌండ్ ఫ్లోర్ శ్లాబు పూర్తి చేసి మరో ఆరు మాసాల్లో అప్‌స్టేర్ భవన నిర్మాణం పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో గ్రౌండ్‌ఫ్లోర్ నిర్మాణ పనుల్లోనే జాప్యం జరిగితే అప్‌స్టేర్ నిర్మాణం మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు. కాగా చేసిన మేరకు చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యమే పనుల ఆలస్యానికి కారణంగా కాంట్రక్టర్ చెపుతున్నాడని పాఠశాల హెచ్‌ఎం అర్జున్ తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు కోరుతున్నామని అన్నారు. ఇదిలా ఉండగా నిర్మాణ పనుల్లో చోటు చేసుకుంటున్న ఆలస్యం విషయాన్ని సంబంధిత ఎఇ ధృష్టికి తీసుకుపోగా పనులు జరిగినంతవరకు రూ. 8 లక్షల వరకు రికార్డు చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, పేమెంట్ కొరకు చూస్తున్నామని తెలిపారు. అయినా పనులు కొనసాగించాలని కాంట్రాక్టర్‌ను కోరుతున్నామని, త్వరలో గ్రౌండ్‌ఫ్లోర్ శ్లాబ్ పూర్తి చేయిస్తామని తెలిపారు. కాగా ఎఇని, హెచ్‌ఎంలతో 'ప్రభాతవార్త' మాట్లాడిన తర్వాత రెండు రోజుల క్రితం నుండి మళ్లీ పనులు ప్రారంభించినట్లు తెలిసింది. శ్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ పనులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం తెలిపారు.

## అధ్వాన్నంగా మారిన జి సి సి డిపోలు

**డిపోల నిర్వహణపై ఉన్నతాది కారులకు పట్టింపేది**

**శిథిలావస్థకుచేరుతున్న డిపోల భవనాలు**

**వర్షాలకు కురుస్తున్న భవనాలు**

మేడారం ప్రభాతవార్త ఆగస్టు 14



ప్రజాపంపినిలో బాగంగా ఉచితబియ్యం పంపిణి చేస్తున్న జి సి సి డిపోల భవనాలు శిథిలావస్తకు వచ్చాయి. కాటాపురం, నార్లాపురం, మేడారం, కొడిశల గ్రాలలోని జి సి సి డిపోల భవనాల పైకప్పులు కూలిపోయెవిధంగా ఉన్నాయి. వర్షంకురిస్తె నీరంతా భవనాలలోకి కురుస్తుంది. ప్రజలకు పంపిణిచేసె బియ్యం తడిసి పాడవుతున్నాయి. డిపోలలో పనిచేస్తున్న సేల్స్ మెన్లు లబొ, దిబొ మని ఆఅదోళన వ్యక్తంచేస్తున్నారు. నెలసరి జరిగే జి సి సి సమావేశాల్లో ఉన్నతాదికారుల దృష్టికి తెస్తున్నారు. ఉన్నతాదికారులు ఇదిగొ, అదిగొ అని భవనాల మరమ్మత్తులను పట్టించుకోవడం లేదనె ఆరోపనలు వస్తున్నాయి. ఎప్పడొ పూర్వకాలంలొ నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. బియ్యంబస్తాలు తడవడంతొ లబ్దిదారులు తీసుకోవడం లేదు. ముక్కినబియ్యం మాకెందుకు అంటున్నారు. తాముసష్టపోవలసి వస్తుందంటున్నారు. ఇప్పటికైన భవనాలను మరమ్మత్తు పనులు చేయించాలని సేల్స్ మేన్లు కోరుతున్నారు.

## రామప్పను సందర్శించిన అమెరికన్

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని గురువారం అమెరికా దేశస్తుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామప్ప ఆలయాన్ని సందర్శించడం అదృష్టమని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని, ఆలయంలో ఆహ్లాదకరంగా ఉందని వారు కోనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేసి ప్రకృతి అందాలను తిలకించారు.

## భారీ వర్షాల కారణంగా కూలి పోయిన నిరుపేద ఇల్లు

**కుటుంబం అతలాకుతలం అవుతున్న పట్టించుకోని అధికారులు..**



**మహముత్తారం, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మహాముత్తారం మండలం దౌత్ పల్లి గ్రామ వాసి అయినా మడప ధర్మయ్య తండ్రి సమ్మయ్య(నిరుపేద కూలీ) ఇల్లు పూర్తిగా కూలి పో యింది. దీనితో కుటుంబం నిలువ నీడ లేక రోడ్డున పడి అతలా కుతలం అవుతుంది. సంబందించిన అధికారులకి పలుమార్లు విన్నవిం చుకున్న పట్టించుకోవడం లేదని ధర్మయ్య వాపోయారు. తాను నిరుపేద కూలిని అని, రోజు రెక్కల కష్టం మీద తన కుటుంబం జీవనం సాగిస్తుంది అని వాపోయాడు. ఇకనైనా అధికారులు స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని పత్రిక ముఖంగా విన్నవించారు. లేని యెడల ప్రజావాణిలో కలెక్టర్ కు అధికారుల పై పిర్యాదు చేస్తానని తెలిపారు.

## గూడూరుకు చేరిన రేజంగ్లా కలశయాత్ర

గూడూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త



గూడూరు మండల కేంద్రానికి గురువారం సాయంత్రం చేరుకున్న రేజంగ్లా కలశ యాత్రకు మండల యాదవ సంఘం ప్రతినిధులు స్వాగతం పలికారు. ఈ మేరకు గూడూరు బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో కలశానికి పూలమాలవేసి యాదవ వీర జవానులకు వీరు నివాళులర్పించారు. భారత్, చైనా యుద్ధంలో మరణించిన యాదవ జవానుల ను స్మరించుకుంటూ జోహారులర్పించారు. ఆ తర్వాత కలిశ యాత్రకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యాత్ర కన్వీనర్, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వేణు, జిల్లా నాయకుడు చెవిటి ఐలయ్య, మండల ప్రతినిధులు నూకల ఉపేందర్, సురేందర్ ,ఎ అశోక్, ఆర్ శ్రీనివాస్ ,బి లక్ష్మణ్, కె వీరమల్లు, నూకల అశోక్ , టి శ్రీనివాస్, జి సాంబయ్య, జీవన్ , శ్రీనివాస్, శ్రీశైలం , రంజిత్ ,పాల్గొన్నారు

## పరిపాలన సౌలభ్యం కోసం నూతన సర్కిల్ ఏర్పాటు

**-కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరే**

**-గణపురం పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం..**

**-గణపురం సిఐగా సిహెచ్ కరుణాకర్ రావు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




గణపురం మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులతో కలిసి ఎస్పి కిరణ్ ఖరే గురువారం ప్రారంభించారు. గతంలో చిట్యాల సర్కిల్‌లో గణపురం, రేగొండ ఉండేది. నూతంగా కొత్తపల్లి గోరి పోలీసుస్టేషన్ ఏర్పాటుతో గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరిని నూతన పోలీసు సర్కిల్‌గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సిహెచ్.కరుణాకర్ రావును జిల్లా ఎస్పీ నియమించారు. దీంతో గణపురం పోలీస్ స్టేషన్ పై అంతస్తులో నూతన సర్కిల్



కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ ిపూజలు చేసి, కార్యాలయాన్ని ప్రారంభించి, సిఐ కరుణాకర్ రావును అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ మాట్లాడుతూ..గణపురం జిల్లా కేంద్రానికి ధీటుగా అభివృద్ధి చెందుతున్నదనీ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తతకూడదని, పరిపాలన సౌలభ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నూతన సర్కిల్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నరేష్ కుమార్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, ఎస్సై అశోక్, గణపురం తహశీల్దార్, ఎంపీడీవో,ఘనపురం మండల రాజకీయ నాయకులు, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఆగస్ట్, 15వ తేదీన జనగామ పట్టణంలోని ధర్మకంచ మినిస్టేడియంలో ఉదయం 9.30గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఉదయం 9.30గంటల నుండి 9.35గంటల వరకు జాతీయ పతాకం అవిష్కరణ, 9.35 గంటల నుండి 9.40గంటల వరకు పోలీస్‌శాఖ గౌరవ వందనం, 9.40గంటల నుండి 9.50గంటల వరకు మార్చ్ ఫాస్ట్, 9.50గంటల నుండి 10 గంటల వరకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రసంగం ద్వారా ప్రజలకు తెలియజేస్తారన్నారు. 10గంటల నుండి 10.50గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ,10.50గంటల నుండి 11.20గంటల వరకు ఉత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీస్‌శాఖ ఉద్యోగులకు, ప్రశంసపత్రాలు పంపిణీ, 11.20గంటల నుండి 11.30గంటల వరకు స్టాల్స్ పరిశీలన వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధులు, జిల్లా అధికారులు, పాత్రికేయులు, జిల్లా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు కలెక్టరేట్‌లో జాతీయపతాకం ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.